


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ప్రకాశం బాపట్ల

గురువారం 19 జూన్ 2025 పేజీలు 8


# బ్లాక్ బర్లీ కొనుగోలు ప్రారంభించాలి

- సీఎం యాప్‌కు వివరాలు అనుసంధానం చేయాలి
- ప్రతి పొగాకు రైతు వివరాలు నమోదు తప్పనిసరి
- పర్చూరులో కంట్రోల్ రూం, టోల్ ఫ్రీ నెంబరు అందుబాటులోకి తేవాలి
- పర్చూరులో రెండు, చీరాలలో ఒక కొనుగోలు కేంద్రం ఏర్పాటు
- వ్యవసాయ, మార్క్‌ఫెడ్ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరి, కలెక్టర్



సూర్యప్రతినిధి, బాపట్ల

బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు గురువారం నుంచి జిల్లాలో పునః ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుపై వ్యవసాయ శాఖ, మార్క్‌ఫెడ్ అధికారులతో కలెక్టరేట్ ఆవరణలోని ఈటిసి సమావేశ మందిరంలో బుధవారం సమావేశం జరిగింది. పొగాకు ధరలు తగ్గి భయంతో ఆందోళన చెందుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. వారి ఇబ్బందులను తొలగించేలా ప్రతి ఆకు కొనుగోలు చేస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం అధికారులు పని చేయాలన్నారు. బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలు చేయడానికి సీఎం యాప్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఇప్పుడు వరకు ఈ క్రాప్, ఏపీ ఏఎంఎస్‌లో నమోదైన రైతుల వివరాలను సీఎం యాప్‌కు అనుసంధానించాలన్నారు. ప్రతి పొగాకు రైతు వివరాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా 25 మిలియన్ కేజీలను పొగాకును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. రైతుల కోసం పర్చూరులో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలన్నారు. అవగాహనతో వేరొక పంటలు వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం యాప్‌లో నమోదు చేసిన రైతుల నుంచి మాత్రమే పొగాకును కొనుగోలు చేస్తామని తెలిపారు. రైతుల పేర్లు, పంట, భూమి, ప్రాంతం, సర్వే నెంబర్‌లను అనుసంధానించాలన్నారు. ప్రస్తుతం పర్చూరులో రెండు కొనుగోలు కేంద్రాలు, చీరాలలో ఒక

మిగతా 3లో




బుధవారం ఢిల్లీలో భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్‌ని మర్యాదపూర్వకంగా ఆయన కార్యాలయంలో కలిసిన ఏపి మంత్రి నారా లోకేష్, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు






## కేంద్రమంత్రులతో మంత్రి నారా లోకేష్ భేటీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఏపి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బుధవారం ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో భేటీ అయ్యారు. విద్యావ్యవస్థలో చేపట్టిన సంస్కరణలు, తీసుకురావాల్సిన మార్పులపై చర్చించారు.

### 'యువగళం' పాదయాత్ర విశేషాల పుస్తకం అందజేత

అనంతరం ఢిల్లీలో కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు సహకారం అందించాలని కోరారు. తన యువగళం పాదయాత్ర విశేషాల పుస్తకాన్ని కేంద్రమంత్రికి అందజేశారు. మంత్రి లోకేష్‌తో పాటు ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పలువురు ఎంపీలు పాల్గొన్నారు.



3 లో...

### లాభసాటి వ్యవసాయంపై దృష్టి సారించాలి

రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ చేసిన కలెక్టర్ అన్సారియా

### బత్తాయి తోటపై అర్ధరాత్రి బీభత్సం

జెసిబితో 270 చెట్లు, కంచె రాళ్లు కూల్చివేత పోలీసులకు

ఫిర్యాదు చేసిన బాధితుడు అబ్బూరి శేషయ్య



8 లో...

# అధినేతను ఒప్పించి.. రైతన్నను గట్టెక్కించి

- అన్నదాతకు అండగా బర్లీ పొగాకు కొనుగోలు పునఃప్రారంభం
- పర్చూరుకు నేడు మంత్రి అచ్చెన్నాయుడు రాక
- చివరి ఆకు కొనుగోలు వరకు బాధ్యత తీసుకుంటాం
- సీఎం చంద్రబాబు, అచ్చెన్నకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు, మేజర్‌న్యూస్: నల్లబర్లీ పొగాకు రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని దేశంలో ఎక్కడా లేని విధంగా తొలిసారి ప్రభుత్వం కీలక, చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. రైతులపై ప్రేమ ఆప్యాయత ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల కష్టాలపై స్పందించారని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని ఒక కీలక నిర్ణయాన్ని తీసుకొని మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వమే పొగాకు కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. ఈనెల 19న ఉదయం 10 గంటలకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పర్చూరు మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రంలో పొగాకును



పునఃప్రారంభిస్తారని వెల్లడించారు. ప్రభుత్వం తీసుకున్న ఈ కీలక నిర్ణయంతో అన్నదాతల్లో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. రైతులు పడుతున్న ఇబ్బందుని గమనించిన ఎమ్మెల్యే ఏలూరి గత నెల రోజులుగా కష్టాలను ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి విన్నవించారు. రైతులను ఆదుకునేలా ముఖ్యమంత్రి చంద్రబాబును ఒప్పించి దాతలకు 'సాంబన్న' అన్నగా నిలిచాడు. నల్లబర్లీ రైతుల సమస్యలపై ఎమ్మెల్యే ఏలూరి అహర్నిశలు శ్రమించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్ కమిషనర్ ఢిల్లీరావులకు సమస్య తీవ్రతను వివరించారు. ఎమ్మెల్యే ఏలూరి అభ్యర్థన మేరకు గుంటూరులో మంత్రి అచ్చెన్న అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ ప్రిన్సిపల్ సెక్రెటరీ రాజశేఖర్ కమిషనర్ ఢిల్లీరావు క్షేత్రస్థాయిలో పొగాకు నిల్వలను పరిశీలించారు. తర్వాత కొనుగోలు సమస్యపై ప్రత్యేక మోనిటరింగ్ సెల్ ఏర్పాటు చేశారు. రైతు కష్టాలను కంపెనీల తీరును ఎమ్మెల్యే ఏలూరి నేరుగా ప్రభుత్వానికి

మిగతా 3లో

# వ్యవసాయ పరికరాలు పంపిణీ చేసిన కలెక్టర్

సూర్యా ప్రతినిధి బాపట్ల: చిన్న సన్న కారు రైతుల వ్యక్తిగత వ్యవసాయ పరికరాల సరఫరాలో రాయితీ మొత్తమును జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి రైతులకు అందజేశారు.బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. చిన్న సన్న కారు రైతులకు వ్యవసాయ పరికరాలను 50 శాతం రాయితీతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత 5 సంవత్స రాలలో రాయితీ పై పనిముట్లు పొందని రైతులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఫామ్ మేకనైజే షన్, అగ్రికల్చర్ మేకనైజేషన్ క్రింద వ్యవసాయ యంత్ర పరికరాలను మంజూరు చేసిందని ఆయన తెలిపారు. కర్షక పోర్టల్ ఆధారంగా లబ్ధిదారులను సాంకేతికంగా ప్రభుత్వ వివరాలను వినియోగించి పారదర్శకంగా ఎంపిక చేసి యంత్రాలను అందజే యడమైనదని అన్నారు. 577 మందికి ట్రాక్టర్ తో





నడిచే యంత్ర పరికరాలు, 42 మందికి రోటవే టర్లు, 51 మందికి బ్యాటరీ స్ప్రేయర్లు, 374 మందికి పవర్ స్ప్రేయర్లు, 5 గురికి ట్రాక్టర్ స్ప్రేయర్లు, 3 పవర్ వీడర్లు, 4 గురికి బ్రష్ కట్టర్, 5 గురికి పవర్ టిల్లర్లను గత 4 మాసముల నుండి రైతు కేంద్రాల వద్ద అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొత్తం 1061 మంది రైతులకు వివిధ రకాల వ్యవసాయ యంత్ర పరికరాలను ఆగ్రో ద్వారా అందజేయడమైనదని అన్నారు. 1061 మంది రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలకు సంబంధించి 50 శాతం రాయితీ మొత్తం రూ.2,10,02,358 /- రైతులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంతమంది చిన్న సన్నకారు రైతులకు డ్రైవన్ స్ప్రేయర్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు, పర్చూరు శాసనస భ్యులు ఏలూరు సాంబశివ రావు, బాపుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు రామకృష్ణ, జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు లక్ష్మి, బాపట్ల వ్యవసా య అధికారి శారద, రైతులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి పరిశీలించారు. త్రైమాసిక సాధారణ పరిశీలనలో భాగంగా ఈవీఎం గోదామును బుధవారం ఆయన తనిఖీ చేశారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ఈవీఎం గోదాము భద్రతను పరిశీలించారు. గోదాములో నియోజకవర్గాల వారీగా ఈవీఎం, వివిపాట్స్ యంత్రాలను భద్రపరిచిన తీరును పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, భద్రత ఏర్పాట్లపై ఆయన ఆరా తీశారు. పోలీసుల భద్రత, సందర్శన దస్త్రాన్ని పరిశీలించారు. పోలీసుల నిరంతర నిఘా ఉండాలని ఆయన ఆదేశించారు. జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, బిజెపి




నాయకులు రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి రవి, బి.ఎస్.పి నాయకులు జి రాజారావు, సిపిఎం నాయకులు కె శరత్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు బాలాజీ రెడ్డి, వైసీపీ నాయకులు ఐ మాల్యాద్రి, తహసిల్దార్ సలీమా, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు.

## నాగరాజుకు పితృ వియోగం బాధాకరం: తాండ్ర



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: ఉపాధ్యాయ సంఘ నేత పిన్నిబోయిన నాగరాజుకు పితృవియోగం బాధాకరమన్నారు రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు.బాపట్ల పట్టణం భావపురి కాలనీ కి చెందిన బాపట్ల జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ పిన్నిబోయిన నాగరా జు తండ్రి పిన్నిబోయిన సుబ్బారావు అకాల మరణం పొందారు. స్నేహితుల ద్వారా సమాచారం అందుకున్న సాంబశివరావు వారి ఇంటికి వెళ్లి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి నాగరాజు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. నివాళులు అర్పించిన వారిలో ప్రముఖ రాజకీయ నాయకులు, ఆడిటర్ చాపలా సుబ్రహ్మణ్యం, మిరియాల సుబ్బా రావు , మురళి, బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, జన రల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, గౌరవ సలహాదారులు తోట దుర్గా రావు, సీనియర్ మాజీ సైనికులు డి వెంకటేశ్వర్లు, రుక్మధర రావు సాంబశివరావు, గవిని కోటేశ్వర రావు మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులకు సన్మానం



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వేమూరు మండలం జంపని గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి సాధారణ బదిలీ పై వెళ్ళనున్న ఏడుగురు ఉపాధ్యాయులకు పాఠశాలలో బుధవారం ఘనంగా వీడ్కోలు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బదరి నారాయణ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపా ధ్యాయులు భాగ్యమ్మ ,నరసింహారావు,పార్ధసారధి,ప్రకాష్,రాంబాబు మొదలైన వారు బదిలీ అయిన ఏడుగురు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.

## ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరం

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకిలో గతంతో పోలిస్తే రోజురోజుకి క్యాన్సర్ కేసులు పెరిగిపోతున్నాయని వైద్యాధికారిణి డాక్టర్ ఆళ్ల దీప్తి అన్నారు. పట్టణంలోని భవాని సెంటర్ నందు గల విజయసాయి క్లినిక్ వద్ద బుధవారం ఒంగోలు కు చెంది న హెచ్ సి జి ఎం ఎన్ ఆర్, విజయసాయి క్లినిక్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ దీప్తి మాట్లాడుతూ క్యాన్సర్ కేసులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని, ప్రధానంగా ఆడవారిలో 30 ఏళ్ళు పైబడిన వారికి క్యాన్సర్ ఎక్కువ మందిలో కనపడుతుంది అన్నారు. అదేవిధంగా క్యాన్సర్ పీడితులు సంతానానికి కూడా పరీక్షలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. క్యాన్సర్ కు ప్రధాన కారణం ఆహారపు అలవాట్లు ఊబకాయం, శారీరక శ్రమ లేకపోవడం, జంక్ ఫుడ్, ఎక్కువ పురుగు మందులు వాడిన ఆహార పదార్థాలు తీసుకోవడమే కారణంగా తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోయే 30 సంవత్సరాల్లో



ప్రతి ఇంట్లో ఒక క్యాన్సర్ రోగి ఉండే అవకాశం ఉందన్నారు. తొలిదశలో గుర్తించినట్లయితే క్యా న్సర్ బారి నుండి బయటపడే అవకాశం ఉంద న్నారు. ఐదు శాతం జన్యుపరమైన కేసులు ఉన్నాయన్నారు. మహిళల్లో 30-40, పురుష ల్లో 40-50 సంవత్సరాల పైబడిన వారిలో లక్షణాలు కనిపిస్తున్నాయనీ , వైద్యం పొందేవారిని ఐదేళ్ల పాటు గమనిస్తుండాలని చెప్పారు. పలువురు అనుమానితులకు స్క్రీనింగ్ పరీక్షల నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఒంగోలులోని తమ వైద్యశాలలో ఆరోగ్యశ్రీ కార్డు పై ఉచితంగా వైద్య సేవలు అందించబడతాయన్నారు. కార్యక్రమంలో ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్ మీరావలి ఉన్నారు.

## వైసిపి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శిగా వెంకటరెడ్డియ్య



వేమూరు (భట్టిప్రోలు)మేజర్ న్యూస్: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరవలి పాలెం గ్రామానికి చెందిన, వేమూ రు మండల పరిషత్ మాజీ ఎంపీపీ విష్ణుమొలకల వెంకటరెడ్డియ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కార్యదర్శిగా నియమితులయ్యారు.ఈ మేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయం నుంచి బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు సిఫార్స్ మేరకు రెడ్డియ్యను పార్టీ రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సీనియర్ పార్టీ నాయకులు వెంకటరెడ్డియ్యకు పార్టీలో పదవి రావడం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. అదే విధంగా తన నియామకానికి కృషి చేసిన పార్టీ ఇంచార్జ్ వరికూటి అశోక్ బాబుకు వెంకటరెడ్డియ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

## పచ్చిరొట్ట పైరులను సాగు చేయాలి: వాణిశ్రీ

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భూములు సారవంత మ య్యేందుకు ప్రతి ఒక్క రైతు పచ్చిరొట్ట ఎరువులను సాగు చేయాలని డి పి టి ఐ వాణిశ్రీ అన్నారు.భట్టిప్రోలు మండలంలోని భట్టిప్రోలు,రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధ వారం నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి డీపీటీఐ వాణిశ్రీ ముఖ్యఅతిథిగా పాల్గొని రైతు సేవా కేంద్రంలో ఆమె మాట్లాడుతూ,పంట వేసే ముందు పచ్చిరొట్ట పైరులు సాగు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుతోను ప్రకృతి వ్యవసాయం చేయటం ద్వారా ఎరువులు,పురుగుమందులు వాడకుండా పంట పండించడం వలన ఆరోగ్య పరంగా మంచిగా ఉంటుందని తెలియజే సారు. అలాగే జక్కు రకం పచ్చిరొట్ట పైరు లేకుండా పీఎండీయస్ కిట్స్ అందుబాటులో ఉన్నాయని,



వీటిలో 9 నుంచి 20 రకాల విత్తనాలు ఉంటా యని వీటి వలన భూమిలోని సూక్ష్మ పోషకాలు అలాగే మొక్కలకు లభ్యమయే రీతిలో పోషకాలు అందిస్తాయని అదేవిధంగా భూసారం పెరుగు తోందని తెలియజేసారు. యకరాకు 20-25 కేజీలు వేయవలసినదిగా తెలియజే శారు.ఈ కార్యక్రమంలో ఏఈవో కారంకి. లక్ష్మీప్రసన్న, టి.అఖిల,వి ఏ ఏ అబ్బూరి మైత్రేయి,రైతులు కొణతం. రాంబాబు,డొక్కు ప్రసాదు,కందుల శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశు పోషకులకు అందుబాటులో ఉంటా: డాక్టర్ కె.వి.బ్రహ్మయ్య



అద్దంకి, మేజర్‌న్యూస్: పశు పోషకులకు నిరంతరం అందు బాటులో ఉంటూ.. ప్రభుత్వ పథ కాలు పోషకులకు అందేలా చేయడ ంలో తన వంతు కృషి చేస్తానని పశుసంవర్ధకశాఖ సహాయ సం చాలకులు డాక్టర్ కేవీ బ్రహ్మయ్య అన్నారు. నెల్లూరు జిల్లా వలేటివారి పాలెం నుంచి బదిలీపై అద్దంకి వచ్చిన ఆయన బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కేవీ బ్రహ్మయ్య మాట్లాడుతూ పశు వులకు అందించే దాణా, గైరేజ్‌గడ్డి వంటివి అందుబాటులో ఉంచుతామన్నారు. సకాలంలో జీవాలకు టీకాలు అందిస్తూ వాటి సంరక్షణకు సహకరిస్తామన్నారు. ప్రభుత్వ పథకాలను పశుపోషకులకు అందించేందుకు సహకరిస్తామని తెలిపారు.గతంలో ఇక్కడ పని చేసిన డాక్టర్ ఎం మోహనరావు నెల్లూరు జిల్లా కొండాపురం మండలం చింతలదీవికి బదిలీ అయ్యారు.

# సచివాలయ ఉద్యోగుల బదిలీలను పునః పరిశీలించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 12వ తేదీన విడుదల చేసిన ఉద్యోగుల బదిలీలను పునః పరిశీలించాలని బుధవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయం ఉద్యోగులు మున్సిపల్ కమిషనర్ దానియేలు జోసెఫ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాలనుండి ఒకే చోట పని చేస్తున్న ఉద్యోగస్తులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో



విడుదల చేసిందని అయితే ఆ బదిలీలు ఒకే మండలం కాకుండా ఇతర మండలాలకు బదిలీ చేస్తున్నట్లు ఆదేశాలు ఉన్నాయని తెలిపారు. అలా చేయడం వల్ల దాదాపు 100 కిలోమీటర్లు మేర ప్రయాణం చేయాల్సి వస్తుందని మాకు వస్తున్న జీతాలతో సాధ్య పడదని ఆవేదన వ్యక్తం చేశారు. అలా కాకుండా విడుదల చేసిన జీవోను పునః పరిశీలించి ఒకే మండలంలో బదిలీలు జరిగేలా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.

# లాభసాటి వ్యవసాయంపై దృష్టి సారించాలి

## సాంకేతిక పరిజ్ఞానాన్ని, యంత్ర పరికరాలను వినియోగించుకోవాలి

## రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు పంపిణీ చేసిన కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా

ఒంగోలు, మేజర్‌న్యూస్: సాంకేతిక పరిజ్ఞానాన్ని, యంత్ర పరికరాలను వినియోగించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆమె చెప్పారు. రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం ప్రకాశం భవనంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంట్ ప్రణాళికలో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు చెప్పారు. వ్యవసాయ, దాని అనుబంధ రంగాలను మన జిల్లా అభివృద్ధికి ప్రధాన చోదక శక్తిగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. 15 శాతం వృద్ధి రేటు లక్ష్యంగా చర్యలు



తీసుకుంటున్నట్లు వివరించారు. వ్యవసాయంలో వస్తున్న నూతన ధోరణులను రైతులు గమనిస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని, యంత్ర పరికరాలను వినియోగించడం ద్వారా మెరుగైన దిగుబడి సాధించి సాగును లాభసాటిగా మార్చుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం వ్యక్తిగతంగా రైతులకు ఉపయోగపడేలా రాయితీపై యంత్ర పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. 2024-25 సంవత్సరంలో జిల్లాలో 1257 మంది రైతులకు రూ.6.05 కోట్ల విలువైన యంత్ర పరికరాలను అందించినట్లు చెప్పారు. ఇందులో రూ.2.75 కోట్లను రాయితీగా ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ సందర్భంగా అర్హులైన రైతులకు డ్రోన్లు, స్ప్రేయర్లు, సాదా, ఎదగొర్రులను, కలుపుతీత పరికరాలను కలెక్టర్ పంపిణీ చేశారు. వీటిని వినియోగించడం ద్వారా తమకు కలిగే ప్రయోజనాలను రైతులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులు, సాంకేతిక సిబ్బంది, పనిముట్ల పంపిణీ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## కొండారెడ్డిపల్లి, లక్ష్మక్కపల్లి గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'


తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కొండారెడ్డిపల్లి, లక్ష్మక్క పల్లి, మండల వ్యవసాయ అధికారి పి .జోష్నాదేవిఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భూసారాన్ని పెంపొందించుకోవడానికి రైతులు పాటించవలసిన మెలకువలను తెలియజేశారు. రైతులు తమకు అందుబాటులో ఉన్నటువంటి పశువుల ఎరువును సుమారుగా 5 మెట్రిక్ టన్నులు ఎకరానికి వాడుకోవాలని తెలిపారు. వ్యవసాయ శాఖ వారు రాయితీతో అందిస్తున్నటువంటి పచ్చిరొట్ట ఫైరులైన జీలుగ, జనుము పిల్లిపెసర పంట విత్తనాలను చల్లుకొని పూతదశలో సింగిల్ సూపర్ ఫాస్ట్, వేసి కలుపుకోవాలని తెలిపారు. కౌలు రైతులు తప్పనిసరిగా వీఆర్వో ని సంప్రదించి కౌలు కార్డులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ దేవేంద్ర గౌడ్, రైతు సేవ కేంద్రం సిబ్బంది బురయ్య, మల్లికార్జున, కొండారెడ్డిపల్లి, లక్ష్మక్క పల్లి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## అధినేతను ఒప్పించి.. రైతన్నను గట్టెక్కించి

**మొదటి పేజీ తరువాయి** విన్నవించారు. స్పందించిన ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుతో పాటు విద్యుత్ శాఖ మంత్రి రవికుమార్‌లు పంటలను పరిశీలించి రైతులతో ముఖాముఖి నిర్వహించారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఎమ్మెల్యే ఏలూరి అందించిన నివేదికకు సీఎం చంద్రబాబు స్పందించారు. మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధం చేస్తూ రూ.300 కోట్లు కేటాయించింది.

### రైతుల్లో ఆనందం.. సీఎంకు ధన్యవాదాలు

తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న పొగాకు రైతులు ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. పర్చూరులో రైతులు ముఖ్యమంత్రి చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రాజశేఖర్, కమిషనర్ ఢిల్లీరావులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి అచ్చెన్నకు ఘనస్వాగతం పలికేందుకు రైతులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నారు. పర్చూరు వై.జంక్షన్ నుంచి మార్కెట్ యార్డ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించేందుకు రైతులు విస్తృత ఏర్పాటు చేశారు.



## బ్లాక్ బర్లీ కొనుగోలు ప్రారంభించాలి

**మొదటి పేజీ తరువాయి** కొనుగోలు కేంద్రం ద్వారా మార్క్‌ఫెడ్ కొనుగోలులు చేపడుతుందని తెలిపారు. హెచ్‌డిఆర్, హెచ్‌డిఎం రకాలను ఒకే క్యాటగిరీ కిందకు తీసుకుని క్వింటా ధర రూ.12 వేలుగా ధర నిర్ణయించినట్లు చెప్పారు. హెచ్‌డిఎక్స్ రకం పొగాకు క్వింటా ధర రూ.6 వేలుగా ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. పొగాకు రైతుల పంటల వివరాలు నిక్కచ్చిగా ఉండాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 67,132 ఎకరాలలో బ్లాక్ బర్లీ పొగాకు పంట సాగు చేయగా, ఈక్రాప్‌లో కేవలం 50,513 ఎకరాలనే నమోదు చేయడమేమిటిని వ్యవసాయ శాఖ అధికారులను నిలదీశారు. కేవలం 28,019 రైతుల వివరాలను మాత్రమే ఈ క్రాప్‌లో నమోదు చేయడంపై అసహనం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో వ్యవసాయశాఖ సిబ్బంది సరిగా పనిచేయడం లేదని మందలించారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో తప్పులు తడకలుగా రైతుల వివరాలు నమోదు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వారంలోగా పొగాకు రైతుల వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేయాలన్నారు. బ్లాక్ బర్లీ సాగుతో తీవ్రంగా నష్టపోతున్న రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తెలిపారు. రైతు ప్రభుత్వం కావడంతో పొగాకును రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా కొనుగోలు చేస్తుందన్నారు. పొగాకు కొనుగోలుకు రూ.300 కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందన్నారు. 25 మిలియన్ కేజీలను కొనుగోలు చేయాలని లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, మార్క్ ఫెడ్ అధికారి కరుణశ్రీ, మార్కెటింగ్ శాఖ అధికారి రమేష్ బాబు, వ్యవసాయ, మార్కె ఫెడ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## గంజాయి ముఠా అరెస్ట్

### అయిదు కిలోల గంజాయి స్వాధీనం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : గుట్టుచప్పుడు కాకుండా గంజాయి ప్యాకెట్లు అమ్మే ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు ఒంగోలు వన్ టౌన్ సిఐ వై.నాగరాజు బుధవారం స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. కుక్కల గోవర్ధన్ రెడ్డి (43) చిన్నగంజాం, రాజేష్ నాయక్ (36), ఒరిస్సా. షేక్ ముజీర్ (20) బండ్లమిట్ట ఒంగోలు టౌన్, మహేశ్వర్ మురుడి (38) ఒరిస్సా వాసులను అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం సాయంత్రం సీతారాంపురం కొండమీద గల రామాలయం గుడి వద్ద గంజాయి ముఠాను అరెస్టు చేసి వారి వద్ద ఉన్న రూ 25 వేలు విలువైన 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలియజేశారు. జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాలతో ఒంగోలు నగరంలో గంజాయిని సరఫరా చేసే ముఠాపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలియజేశారు. ఈ క్రమంలో గంజాయి అమ్మినా, సేవించిన వారిపై ఎస్ఐ సాంబశివరావు, సిబ్బందితో నగరంలో విస్తృత గస్తీ చేపట్టినట్లు తెలియజేశారు. ఈ క్రమంలో గంజాయి ముఠాను పట్టుకున్నట్లు తెలియజేశారు. విధి నిర్వహణలో గంజాయి అమ్ముతున్న వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి గంజాయిని స్వాధీనం పరుచుకోవడంలో ఒంగోలు వన్ టౌన్ సిఐ వై. నాగరాజు, ఎస్సైలు సుబ్రహ్మణ్యం, సాంబశివరావు, సిబ్బందిని ఎస్పీ ఏఆర్ దామోదర్ అభినందించారు.



## జర్నలిస్ట్ నరసింహారావును పరామర్శించిన అన్నా

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని వేములకోట పంచాయతీలో సాక్షి సీనియర్ పాత్రికేయులు మార్కాపురం నియోజకవర్గ ఆర్సీ ఇంచార్జి గోపాలుని లక్ష్మీనరసింహారావు ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతు విజయవాడలో శస్త్రచికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం వైయస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పెన్నిధి చంద్రబాబు: ఎల్లయ్య




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: చంద్రబాబు అని పేదల బిడ్డలు విద్యావంతులు కావాలనే ఉద్దేశంతో తల్లికి వందనం పథకం ప్రవేశపెట్టి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి పథకం వర్తించే విధంగా చేయటం శుభపరిణామణి దరిశి నియోజకవర్గ రజక సాధికారిక కమిటీ అధ్యక్షులు పూరిమెట్ల ఎల్లయ్య అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ముస్లిం మైనార్టీలు బిడ్డలు విద్యావంతులను చేయాలని ఉద్దేశంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తల్లికి వందనం పథకం ప్రవేశపెట్టి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని అన్నారు. రాజకీయ ప్రభావం లేకుండా అందరికీ తల్లికి వందనం అందజేయటం ఒక టీడీపీకే సాధ్యమవుతుందని అన్నారు.

## మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో ప్రవేశ దరఖాస్తులకు ఆహ్వానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక కర్నూలు రోడ్డులోని ఉమామనోవికాస కేంద్రంలో మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాలలో 2025- 26 సంవత్సరానికి మానసిక వికలాంగులైన బాల బాలికల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ సంస్థ డైరెక్టర్ యస్.పి.రెడ్డి పేర్కొన్నారు.బుద్ధి మాంద్యతం, స్పష్టముగా భావాలను వ్యక్తపరచలేక పోవడం, త్వరగా నేర్చుకోలేక పోవడం, త్వరగా అర్థం చేసుకోలేక పోవడం, స్వంత నిర్ణయాలను తీసుకోలేరు లక్షణాలు కలిగి 6 నుండి 23 సంవత్సరాల లోపు మానసిక వికలాంగులైన బాలబాలికలకు ఈ పాఠశాల దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. వీరికి వారి మానసిక స్థాయిని బట్టి ఆయా తరగతులలో చేర్చుకుంటామని పేర్కొన్నారు. పూర్తి వివరములు సెల్. 6281638739, 08592-235432 నంబర్లను సంప్రదించాలని కోరారు.

## ఘనంగా గాండ్ల వెంకట్రావు 12 వర్ధంతి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : కళ కళ కోసం కాదని, కళ ప్రజల చైతన్యం కోసం పాటుపడే విధంగా ఉండాలని భావించి తన చివరి వరకు ప్రజా కళాకారుడుగా కొనసాగిన కామ్రేడ్ గాండ్ల వెంకట్రావు ఆదర్శ ప్రాయుడని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కామ్రేడ్ చిట్టి పాటి వెంకటేశ్వర్లు కొనియాడారు. ప్రజాకళాకారుడు, పౌరహక్కుల నేత కామ్రేడ్ గాండ్ల వెంకట్రావు 12 వర్ధంతి సందర్భంగా ఒంగోలులోని ఎంఎన్ఎస్ భవన్ లో జరిగిన నివాళి కార్యక్రమంలో అయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సీనియర్ కళాకారుడు నాతాని హనుమంతరావు, పివోడబ్ల్యు పద్మ, రామ్మోహన్, హనుమంతరావు, రాజశేఖర్, అమ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.





## ఓటరు జాబితా నవీకరణ అంశం నిరంతర ప్రక్రియ

**- రిటర్నింగ్ అధికారిణి జ్యోతికుమారి**


అద్దంకి, మేజర్‌న్యూస్: ఓటరు జాబితా నవీకరణ అంశం నిరంతర ప్రక్రియ అని అద్దంకి నియోజకవర్గ రిటర్ని ంగ్ అధికారిణి/గుండ్లకమ్మ ప్రాజెక్టు ప్రత్యేక ఉపకలెక్టర్ సీహెచ్ జ్యోతికుమారి అన్నారు. అద్దంకి రెవిన్యూ కార్యాలయం వద్ద బుధవారం సాయంత్రం రాజకీయపార్టీల నేతలతో ఆమె మాట్లాడారు. ఓటరు జాబితాలు, పోలింగ్ కేంద్రాల్లో మార్పులు, చేర్పులు, సమస్యల గురించి చర్చిం చారు. పాత పోలింగ్ కేంద్రం భవనాలు స్థితిగతులను ఎప్ప టికపుడు స్థానిక సిబ్బంది పరిశీలిస్తుండాలన్నారు. మార్పు లు అవసరమైనపుడు అవసరమైన ఏర్పాట్లు చేపట్టేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారులుగా అద్దంకి, జే పంగులూరు తహసీల్దార్లు జి.శ్రీచరణ్, పోపూరి సింగారావు తోపాటు తెదేపా, వైకాపా, భాజపా, సీపీఎం, సీపీఐ నేతలు పాల్గొన్నారు.

## ఐటిఐ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా నిజాంపట్నం ఐటిఐ కళాశాలలో ఈనెల 20న ఐటిఐ చదువుతున్న విద్యార్థులకు క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ జరుగుతుందని జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ పి ఉమామహేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు మహేంద్ర ఆటో పాయినీర్ వరల్డ్, కుంచెల వారి పాలెం ఎన్ఎస్ఎల్ టెక్స్టైల్స్, గుంటూరు నిర్మల ఇండస్ట్రీస్, చెరుకుపల్లి డాట్స్, బెంగళూరు ఎన్ఎం ఎల్ మాన్ సర్వీసెస్, నాయుడుపేట గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, తడ శ్రీ సిటీ డైకన్ కంపెనీలతోపాటు జిల్లాలోని ప్రముఖ కంపెనీ యాజమాన్యాలు హాజరై విద్యార్థులకు అప్రెంటిస్ శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారని వారి కంపెనీ ప్రాముఖ్యతను తెలియజేయునన్నారని ఎంపికైన విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల మేరకు శిక్షణ భృతి చెల్లిస్తారని తెలిపారు. మరిన్ని వివరాలకు అప్రెంటిస్ట్ అడ్వైజర్ 984 9479 524, జిల్లా కన్వీనర్ ప్రిన్సిపాల్ 80745 16183 నంబర్లకు సంప్రదించాలని కోరారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని ఐటిఐ చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# బ్లాక్ బర్లీ పొగాకు విక్రయాలను వేగవంతం చేయండి: సీఎం

సూర్యా ప్రతినిధి బాపట్ల: బ్లాక్ బర్లీ పొగాకు విక్రయాలను వేగవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర సచివాలయము నుండి వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశమునకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి హాజరయ్యారు. జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు పండించిన ప్రతి రైతు దగ్గర నుండి చివరి ఆకు వరకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కలెక్టర్ కు ఆదేశించారు. పొగాకు రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారిని అధైర్యపడవద్దని ఆయన తెలిపారు. రైతుల దగ్గర నుండి పొగాకును మార్క్ ఫెడ్ ద్వారా మరియు ప్రైవేటు కంపెనీల ద్వారా కొనుగోలు చేయుటకు చర్యలు తీసుకోవాలన్నారు. బాపట్ల జిల్లాలో 15 మిలియన్ల టన్నుల బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవాలన్నారు. పొగాకు కొనుగోలుపై సీఎం యాప్ లో రైతుల




పేర్లను వ్యవసాయ శాఖ సిబ్బందిచే నమోదు చేయించాలన్నారు. యాప్ లో నమోదు అయిన రైతు ఎప్పుడు పొగాకు కొనుగోలు కేంద్రానికి వెళ్లాలి, ఎంత మొత్తం పొగాకును కేంద్రానికి తీసుకురావాలి, తదితర విషయాలపై తక్షణమే ఆ రైతుకు సమాచారం వస్తుందని అన్నారు. ఈ క్రాప్ లో నమోదైన రైతుల వివరాల ప్రకారం వారికి సమాచారం తెలియజేసి సీఎం వ్యాప్ లో రైతు వివరాల నమోదుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. యాప్ లో పేరు నమోదు చేసుకున్న మొదటి రైతు దగ్గర నుండి కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. రైతులు పండించిన బ్లాక్ బర్లీ పొగాకు నాణ్యతను బట్టి హెచ్.డి.ఆర్, హెచ్.డి.ఎం పొగాకు రకానికి కేజీ వక్కింటికి 120 రూపాయలు, హెచ్.డి.ఎక్స్ రకానికి కేజీ వక్కింటికి 60 రూపాయలు చొప్పున ధర నిర్ణయించడమైనదని అన్నారు. పొగాకు కొనుగోలు చేసి ఏరోజుకారోజు వివరాలను తెలియజేయాలని ప్రకాశం, బాపట్ల,గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు సంబంధించి బాపట్ల, పర్చూరు శాసనసభ్యులు, వ్యవసాయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని, పర్చూరులో రెండు, చీరాలలో ఒక పొగాకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడమైనదని, ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మొదటి దశలో 14వేల 8 వందల టన్నుల బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలుకు చర్యలు తీసుకోవడం అయినదని, పొగాకును ఈనెల 19వ తేదీ నుండి కొనుగోలుకు చర్యలు తీసుకోవడమైనదని జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ కరుణశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ ప్రాజెక్టుతోనే పశ్చిమ ప్రాంతానికి సాగు నీరు

పుల్లలుచెరువు, మేజర్‌న్యూస్: పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుతోనే పశ్చిమ ప్రాంతానికి సాగు నీరు అందుతుందని, ప్రభుత్వం తీగలేరు కాలువకు నిధులు మంజూరు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ అన్నారు. బుధవారం పుల్లలు చెరువు మండలంలోని చాపలమడుగు గ్రామంలోని తీరలేరు కాలువ కోసం పోస్ట్ కార్డుల ఉద్యమం చేపట్టారు. ఈ సందర్భంగా కెవివి ప్రసాద్ మాట్లాడుతూ ప్రకాశం జిల్లా మెట్ట ప్రాంతంలో చాలా దయనీయమైన పరిస్థితుల్లో రైతాంగం వ్యవసాయం చేస్తున్నారన్నారు. కనీసం పశువులకు కూడా సాగునీరు సక్రమంగా అందే పరిస్థితి లేదన్నారు. పది పదిహేను సంవత్సరాల నుండి పెంచినటు



వంటి బత్తాయి నెమ్మ తదితర ఉద్యాన పంటలు ఎప్పుడు మాడిపోతాయో తెలియనటువంటి పరిస్థితి ఏర్పడింద న్నారు. వందలాదిమంది ఈ ప్రాంత ప్రజ లు వలసలు నిత్య కృత్యంగా మారాయి. ఈ ప్రాంతంలో గతంలో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచినటువంటి కమ్యూనిస్టు పార్టీ నాయకులు పూల సుబ్బయ్య గారి నేతృత్వాన కమ్యూనిస్టు పార్టీ పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసిందన్నారు. ఈ ప్రాంతానికి వెలుగొండ ప్రాజెక్టు ద్వారా శ్రీశైలం నుంచి నీరు వస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందన్నారు. కరువు బారిన పడిన ప్రజలను ఆదుకునే మార్గం వెలుగొండ ప్రాజెక్టు ఒక్కటేనని ఆనాడు అసెంబ్లీలో పెద్ద ఎత్తున ఆందోళన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తీగలేరు సాధన సమితి సభ్యులు గోపవరపు వెంకట గురునాథం, కొర్లగుంట జానకి రఘు, టిసిహెచ్ చెన్నయ్య, దేవుండ్ల శ్రీనివాస్, బాణాల రామయ్య, కుందూరు కోటిరెడ్డి, వేముల వెంకటేశ్వర్లు, మన్నె సాంబశివరావు, పారా వెంకటనారాయణ, ప్రజానాట్యమండలి గాయకులు గుంటూరు శ్రీనివాసరావు చారి చింతలచెరువు రాములు జి వెంకటేశ్వర్లు, చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, సంపతి చిన్న ఓబయ్య, దూదేకుల మస్తాన్, సంపత్ పెద్ద ఓబయ్య బసవయ్య, నారాయణ రైతులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్న 'తల్లికి వందనం'








అద్దంకి, మేజర్‌న్యూస్: దేశంలోనే తెలుగుదేశం పార్టీ రికార్డు సృష్టించిందని దేశంలో ఏ పార్టీ చేయనంతగా సంక్షేమ పథకాలను ఏపీలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ఐదవ వార్డు రాజీవ్ కాలనీ లో పట్టణ తెలుగు యువత ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. వైసిపి హయాంలో ఇంట్లో అందరికీ అమ్మ ఒడి పథకం అందిస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసి గెలిచి అధికారం పీఠం చేపట్టిన తర్వాత జగన్ ఇచ్చిన మాటను విస్మరించాడనీ, కానీ కూటమి ప్రభుత్వంలో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఎకౌంట్లో డబ్బులు జమ అవుతున్నాయని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాలనీకి చెందిన పలువురు తల్లులు తమ నలుగురు బిడ్డలకి తల్లికి వందనం పథకం డబ్బులు జమయ్యాయని ఆనందం వ్యక్తం చేశారు. పేద కుటుంబాలకు తల్లికి వందనం పథకం వెన్నుదన్నుగా నిలిచిందని పలువురు అన్నారు. కార్యక్రమంలో తెదేపా క్లస్టర్ ఇంచార్జ్ కాకాని అశోక్, పట్టణ తెలుగు యువత అధ్యక్షులు వడ్డవల్లి పూర్ణచం ద్రావు, చిలుకూరి అనిల్, కరిముల్లా, పార్వతి,శివకృష్ణ, బ్రహ్మచారి, మస్తానమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

## రైల్వే ట్రాక్‌పై పశువుల కదలిక నిషేధం: దక్షిణ మధ్య రైల్వే






బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పవర్ వర్క్ లైన్ స్టాప్ పరిపాలన కార్యాలయం రైల్వే రక్షక దళం ఆధ్వర్యంలో పి డబ్ల్యూ ఎల్ ఎస్ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి బాపట్ల పరిధిలోని పరిసర ప్రాంతాలలో బుధవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశువుల యజమానులు పశువులను మేపుతున్న వారు తమ పశువులను రైల్వే భూమి లేదా రైల్ ట్రాక్, పరిసర ప్రాంతాల వద్దకు పశువులను రానివ్వద్దని యజమానులకు విజ్ఞప్తి చేశారు. ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని రైల్వే యాక్ట్ 1989 సెక్షన్ 154,174 సి ప్రకారం చర్యలు తీసుకోబడునని ఈ నేరములకు సంవత్సరం జైలు శిక్ష జరిమానా విధించబడునని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పిడబ్ల్యూ ఎల్ ఎస్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కటారి శ్రీనివాసరావు, ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ పి మనోజ్ కుమార్ రెడ్డి, బాపట్ల జూనియర్ ఇంజనీర్ సాయి రవితేజ, జె ఈ బత్తుల సాయి చరణ్, ఏఎస్ఐ ఎస్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే నారా లోకేష్ ధ్యేయం: అడుసుమల్లి

పామూరు, మేజర్‌న్యూస్: టిడిపి రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు హృదయ పూర్వక అభినందనలు తెలియ జేశారు. 300 యూని ట్లలోపు కరెంట్ వినియోగించే లబ్ధిదారు లకు తల్లికి వందనం వర్తింపజేయాలని తన మెయిల్ నుంచి పంపిన మెయిల్‌కు లోకేష్ బాబు తక్షణంగా స్పందించారని తెలిపారు. ప్రజల



అవసరాలను పట్టించుకునే నాయకత్వమే నిజమైన ప్రజానాయకత్వానికి ప్రతిరూపమని ప్రశంసించారు. ఈ నిర్ణయం వల్ల వేలాది మధ్యతరగతి కుటుంబాలకు ఉపశమనం లభించనుందనిఅడుసుమల్లి ప్రభాకర్ అభిప్రాయం ప్రకారం తక్షణ స్పందనకు లోకేష్ బాబు మారుపేరులోకేష్ బాబు చర్యల వల్ల పథకాల లబ్ధి మరింత మంది అర్హులకు అందేలా మారిందన్నారు. ప్రజల పక్షాన నిలబడే నాయకత్వం దేశానికే అవసరమని స్పష్టం చేశారు.

# 24న ఒంగోలులో వైఎస్ షర్మిలమ్మ పర్యటన



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: వెలిగొండ ప్రాజెక్టు సత్వర నిర్మాణం, మార్కాపూర్ కేంద్రంగా పద్యం ప్రకాశం జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 24 తారీకు ఒంగోలులో జరగనున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో తీర్మానం చేయనున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ సైదా నేడు మార్కాపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి జిల్లాల పర్యటనలో భాగంగా ప్రకాశం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఈనెల 24 తారీకు ఒంగోలు వస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కాపూర్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సయ్యద్ ఇమ్రాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రెహనాబాను, జిల్లా మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్ షేక్ షంషీరాలి, ప్రధాన కార్యదర్శి, షేక్ మహబూలి, మార్కాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.రమేష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని, తర్లపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్, కొనకనమిట్ల మండలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇమ్మానుయేల్, షేక్ అబ్దుల్లా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జయప్రదం చేయాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జూన్ 21వ తేది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ మహిళా నాయకులు యోగా గురువు గోపాల్‌రెడ్డి పతంజలి యోగ మిత్ర మండలి ఆధ్వర్యంలో యోగాసనాలు, ప్రాణాయామం, సూర్య నమస్కారాలపై అవగాహన సదస్సును స్థానిక రంగారాయుని చెరువు గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన యోగా కార్యక్రమంలో వివరించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సామూహికంగా జూన్ 21వ తేదీన నిర్వహించి రికార్డ్ నెలకొల్పే దిశగా పాటుపడాలని కోరారు. బిజేపి మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.విజయరావు, జిల్లా ఇంఛార్జి తీగల సత్యవతి, బీజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ధనిశెట్టి పావని, ఒంగోలు మండల అధ్యక్షురాలు దేవరపల్లి శ్రీలక్ష్మి, బీజేపీ ప్రకాశం జిల్లా మీడియా కన్వీనర్ ధనిశెట్టి రాము నాయుడు, యోగ గురువు గోపాల్ రెడ్డి, పతంజలి యోగ మిత్ర మండలి సభ్యులు మురళి, మారుతి, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, నాగార్జున శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

# నాటక రంగానికి వన్నె తెచ్చిన నాగినేని



ఒంగోలు, మేజర్‌న్యూస్: నాటక రంగంలో సంగీతం, సాహిత్యం, నాట్యం, నటన, రచన దర్శకత్వం వంటి అన్ని విభాగాలలో తిరుగులేని విధంగా అత్యంత ప్రభావశీలమైన స్ఫూర్తిదాయకమైన బాధ్యతలు నిర్వహించిన ప్రత్యేక హార్మోనిస్టు నాగినేని నరసింహారావు నాటక రంగానికి వన్నె తెచ్చిన ముద్దుబిడ్డగా జిల్లా నాటక రంగ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిపోయారని పలువురు నాటక ప్రముఖులు, కవులు సాహితీవేత్తలు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం శ్రీ నాగినేని మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సీవిఎన్ రీడింగ్ రూమ్ అండ్ క్లబ్ ఆవరణలో స్వర్గీయ నాగినేని నరసింహారావు 17వ వర్ధంతి సభ జరిగినది. సంస్థ అధ్యక్షులు మిడసల మల్లికార్జున రావు సంచాలకత్వంలో జరిగిన ఈ సభ కార్యక్రమానికి అసోసియేషన్ కార్యదర్శి కనమాల రాఘవులు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్‌బాబు మాట్లాడుతూ తన ప్రతిభ పాటవాలతో నాటక రంగ బలోపేతానికి నాగినేని నరసింహారావు తన శాయశక్తులా కృషి చేశారన్నారు. విశ్రాంత జిల్లా అటవీ శాఖ అధికారి గుంటూరు సత్యనారాయణ ఆదినారాయణ, విశ్రాంత ఆదాయపు పన్ను అధికారి మేడబలిని సాంబశివరావు, మెడ బలిమి సాంబశివరావు, సాహిత్య సంస్థల ప్రతినిధులు డాక్టర్ సంత వేలూరి కోటేశ్వరరావు, ఓరుగంటి ప్రసాద్, మిట్నసల శాంతారావు, దేవరశెట్టి సింగయ్య, ఐనంపూడి నరసింహారావు, కొప్పోలు వెంకటేశ్వర్లు,తానికొండ చెన్నయ్య, దామవరపు ముసలయ్య, నలమల్లి పాండురంగనాథం, చోడా రమణయ్య, కొత్తిమీర ప్రేమ్ కుమార్, పాలేటి బాబురావు పాల్గొన్నారు.

# పుస్తకాలు, ఫీజుల దోపిడీని అరికట్టాలని డిఈవోకి పిడిఎస్‌యు వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు విద్యార్థులు దగ్గర్నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్న పాఠ్యపుస్తకాల ఫీజులను అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాజశేఖర్ కోరారు. బుధవారం ఒంగోలులోని జిల్లా విద్యాశాఖ అధికారి వారి కార్యాలయంలో డీఈవోని కలిసి వినతిపత్రం సమర్పించారు. విద్యా సంవత్సరం ప్రారంభమై విద్యార్థుల తల్లిదండ్రులకు అనేక రకాల ఫీజులు భారమైన నేపథ్యంలో, జిల్లాలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల దగ్గర్నుంచి పుస్తకాలు, యూనిఫారం, షూ ల పేరు తో 20 వేల నుంచి 30వేల వరకు అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. దీనిని నియంత్రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వి. కోటి, వెంకట్రావు, సచిన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వై.వి. సుబ్బారెడ్డిని కలసిన కదిరి బాబురావు



కనిగిరి, మేజర్ న్యూస్: రాజ్యసభ సభ్యులు వైవీ సుబ్బారెడ్డిని తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో బుధవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు కదిరి బాబురావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాలో తాజా రాజకీయ పరిస్థితులపై వారు చర్చించారు.

# పదోన్నతుల్లో వర్గీకరణ అమలు ఉత్తర్వులుపై హర్షం

## - వినుకొండ రాజారావు -



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వెనుకబాటుకు గురైనటువంటి వర్గాలకు సమన్యాయం, సమభావం రాజ్యాంగం కల్పించిన హక్కుల ప్రకారం పదోన్నతుల్లో కూడా రిజర్వేషన్ వర్తించేలా ప్రభుత్వం జివో యం.యస్ నెంబర్ 19 తేది 18-6-2025న ఉత్తర్వులు జారీ చేయడంపై గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు హర్షం వ్యక్తం చేశారు. పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న ఉద్యోగులకు ఈ ఉత్తర్వులు ఎంతగానో ఉపయోగపడతాయని, ఈ ఉత్తర్వులు అన్ని శాఖలలో తప్పనిసరిగా అమలు చేయాలని కోరారు. ఉద్యోగుల ఉన్నతికి తోడ్పడే ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు హర్షం వ్యక్తం చేస్తూ వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# వినోదరాయునివారిపాలెంలో యోగా దినోత్సవం



నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : 2025 జూన్ 18న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జన్మస్థలమైన వినోదరాయునివారి పాలెంలో బిజెపి మండల అధ్యక్షురాలు పొద అపర్ణ ఆధ్వర్యంలో విశిష్ట కార్యక్రమం నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితో ఆరోగ్య జీవితానికి యోగా అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశ్యంతో ఇది నిర్వహించటం జరిగిందన్నారు. అనంతరం వృక్షారోపణ కార్యక్రమం నిర్వహించబడింది. వేప, పిప్పల, పుష్ప మొక్కలు గ్రామ పాఠశాలలు, జనసమ్మేళన ప్రదేశాలలో నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మాజీ సంతనూతలపాడు శాసన సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు ధార సాంబయ్య, ప్రకాశం జిల్లా బిజెపి అధ్యక్షులు సెగ్గం శ్రీనివాస రావు, బిజెపి సీనియర్ నాయకులు మరియు మాజీ టొబాకో బోర్డు డైరెక్టర్ పొద వరప్రసాదరావు, బిజెపి నాయకురాలు జిల్లెళ్లమూడి రమాదేవి, ఆష రావు, స్వచ్ఛహారత్ కన్వీనర్ రాధ కృష్ణ, నాగులుప్పలపాడు బిజెపి మండల్ ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి రమేష్, బిజెపి మండల ఉపాధ్యక్షులు బండారు రామాంజనేయులు, మండల జనసేన ప్రధాన కార్యదర్శి తోట ఆంజనేయులు, గ్రామ నాయకులు నడిపినేని శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయాల్లో ఇచ్చిన వాగ్దానాలు సూపర్ సిక్స్ పథకంలో ఒక భాగంగా తల్లికి వందనం కార్యక్రమం విజయవంతం చేపట్టడం అభినందనీయమని జరుగుమల్లి గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు డి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు. బుధవారం సీఎం చిత్రపటానికి విద్యార్థులచే పాలాభిషేకం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు గత ప్రభుత్వంలో అమ్మ ఒడి పథకం కింద రూ.13వేలు ఇవ్వడం జరిగిందని కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అతని కుమారుడు విద్యాశాఖ మంత్రివర్యులు నారా లోకేష్ తల్లిదండ్రులకు ఎంతమంది పిల్లలు ఉంటే ఒక్కొక్కరికి రూ.13వేలు చొప్పున వేయటం అభినందనీయమని ఈ సందర్భంగా సుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఇచ్చిన వాగ్దానాలను క్రమపద్ధతిలో నెరవేర్చుకుంటూ ఘనత టిడిపి ప్రభుత్వానికి చాటిందన్నారు. అంతే కాకుండా ఈ ఏడాది పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన బ్యాగులతోపాటు యూనిఫారాలు, పుస్తకాలు, నోట్సులు ఇచ్చినట్లు సందర్భంగా విద్యార్థులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి పాలాభిషేకం కార్యక్రమం చేపట్టారు. ఇటువంటి ముఖ్యమంత్రి ఎల్లప్పుడూ ఉండాలని అతని కుమారుడు నారా లోకేష్ మరో ఎన్నో ఉన్నతమైన పదవులు పొందాలంటే విద్యార్థులు ఆకర్షించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలికమైన సదుపాయాలు కల్పించి కార్పొరేట్ మాదిరిగా విద్యను అందించేందుకు మంత్రి నారా లోకేష్ విశ్వనీయ ప్రయత్నాలు చేస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలో అన్ని రూపురేఖలు మార్చే విధంగా చేపడుతున్నట్టు సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

## చావలిలో వెన్నుపోటు పుస్తకావిష్కరణ



వేమూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్‌: ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను మరచి ప్రజలకు వెన్నుపోటు పొడిచారని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోగంటి రవికుమార్ పేర్కొన్నారు.బుధవారం వేమూరులో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ రూపొందించిన వెన్నుపోటు పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలను మరచి కేవలం రాజకీయ కక్షాదింపులకు పాల్పడుతుం దన్నారు.కూటమి ప్రభుత్వం ఏడాదిపాలెంలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు ప్రజా వ్యతిరేక విధానాల అందిస్తున్న ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు.కార్యక్రమంలో పార్టీ నాయకులు గోపాలం రాము,దున్న మీరేష్ బాబు, గాజుల చినబాను,గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మడి దానియల్, బొల్లెదు గోపీనాథ్, శివన్నారాయణ,బాబురావు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని నరేంద్రమోదీ పాలనలోనే దేశాభివృద్ధి



నగరం, మేజర్‌న్యూస్‌: ప్రధాని నరేంద్రమోదీ పాలనలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశాభివృద్ధికి తోడ్పడ్డారని రేపల్లె నియోజక వర్గ కన్వీనర్ ఇంకొల్లు మాణిక్యారావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బోరమాదిగపల్లి శివారు జంగంలంకలో ప్రధాని నరేంద్రమోదీ 11 సంవత్సరాల సేవా సుపరిపాలనలో భాగంగా వికసిత్ భారత్ సంకల్ప సభను స్థానిక మండల బీజేపీ అధ్యక్షులు జుజ్జువరపు సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. బీజేపీ జిల్లా ఇన్‌చార్జి రాంపల్లి జగన్నాధశాస్త్రి, నియోజక వర్గ ఇన్‌చార్జిలు విశ్వనాధపల్లి వెంకటేశ్వరరావు, బయ్యన వెంకట్రావులు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ మోదీ పాలనలో దేశాన్ని సురక్షితంగా కాపాడేందుకు ఆపరేషన్ సింధూర నిర్ణయమే ఆయన కార్యశీలతకు గుర్తింపు అన్నారు. తొలుత అమ్మ పేరు మీద చెట్టు పేరుతో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా హుస్సేన్ బాధ్యతలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్‌: మండల తహశీల్దారుగా షేక్ మహమ్మద్ హుస్సేన్ బుధవారం భాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న తహశీల్దార్ బదిలీ కావడంతో సాధారణ బదిలీల్లో భాగంగా నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరెంటెంట్ విధులు నిర్వహిస్తున్న షేక్ మహమ్మద్ హుస్సేన్‌ను రెగ్యులర్ తహశీల్దారుగా నియమిస్తూ ప్రకాశం జిల్లాకలెక్టర్ కార్యాలయం నుండి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా బుధవారం తహశీల్దారుగా భాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ మండలంలో రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ భూసమస్యల పరిష్కారానికి కృషిచే స్తానని అన్నారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది, పలువురు ప్రజాప్రతి నిధులు, నాయకులు తహశీల్దారును కలిసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు.

## మెట్ట సాగు రైతులకు విత్తనాలు సబ్సిడీపై ప్రభుత్వం అందించాలి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్‌: గత ఏడాది సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండినప్పటికీ రైతులు పెట్టిన పెట్టుబడికి వచ్చిన దిగుబడికి మార్కెట్లో ధాన్యానికి గిట్టుబాటు ధర లేకున్నా పంటలుసాగు చేసుకునే రైతులకు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు కందులు, మినుములు, పెసలు లాంటివి ప్రభుత్వం సబ్సిడీపై సకాలంలోఅందజేసి రైతులను ఆదుకోవాలని మండల రైతులు వ్యవసాయ శాఖ అధికారులకు ప్రభుత్వానికి ఈ ప్రాంత పాలకులకు విజ్ఞప్తి చేస్తున్నారు. రైతు నష్టపోతే రాష్ట్రమే నష్టపోతుందని మండల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో రైతు పక్షపాతిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే అన్నదాత సుఖీభవ పేరుతో ప్రవేశపెట్టిన పథకాన్ని అమలు చేసేందుకు వెంటనే నిధులు విడుదల చేసి మరల రైతులకు అవసరమైన విత్తనాలను సబ్సిడీపై అందజేయాలని మండల ప్రజలు ప్రభుత్వానికి నాయకులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మానసిక ఒత్తిడికి యోగా సాధన దోహదం: ఎస్పీ



సూర్యా ప్రతినిధి బాపట్ల: మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణకు యోగ సాధన ఎంతగానో దోహదపడుతుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు బుధవారం స్థానిక పోలీస్ కవాతు మైదా నంలో జిల్లాలో ని పోలీ సులకు యోగా సాధన కార్యక్రమం నిర్వ హించడం జరిగి ంది. రాష్ట్ర ప్రభుత్వం మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర వేడుక లలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో యోగా గురువులు ధూళిపాల శైలజ పాల్గొని, 32 రకాల యోగాస నాలతో పాటు సూర్య నమస్కారాలు సు పోలీసులకు సాధన చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాపట్ల, చీరాల, రేపల్లె సబ్ డివిజన్ ల పరిధిలోని పోలీ సులు, ఏఆర్ పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఎస్పీ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని సాధించవచ్చని పేర్కొ న్నారు. పోలీస్ విధులలో పని ఒత్తిడి అధికంగా ఉండే నేపథ్యంలో యోగా ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ మౌలుద్దీన్, ఆర్ ఎస్ ఐ కళ్యాణ్, యోగ మాస్టర్ ట్రైనర్స్ గురజాల శ్రీనివాసరావు, కర్నూ‌రపు మంజులత, తల్లి కొండ కృష్ణారావు, ఎం. సూరిబాబు ,బాజీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించిన డిడిఓ



తర్లుపాడు, మేజర్‌న్యూస్‌: మండల కేంద్రమైన తర్లుపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని మార్కాపురం డిడిఓ బి.బాలు నాయక్ ఆకస్మికంగా సం దర్శించారు. అనంతరం మండలంలోని పంచాయితీ కార్యదర్శులకు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు, డిఏలకు అత్యవసర సమావేశం నిర్వహించారు. డిడిఓ బాలునాయక్ మాట్లాడుతూ గ్రామ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ గ్రామ అభివృద్ధి కి తోడ్పడాలని, సంక్షేమ పథకాల విషయం అర్హులైన ప్రతి ఒక్కరికి అందేల చూడాలని, తల్లికి వందనం, ఈకెవైసి, రేషన్ కార్డు కొరకు వచ్చిన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి ఎటువంటి సమస్య లేకుండా వెంటనే స్పందించి పనులు చేయాలనీ, మరీ ముఖ్యంగా అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా జూన్ 21న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విశాఖపట్నం వస్తున్న సందర్భంగా ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది యోగాంధ్ర రిజిస్ట్రేషన్ చేపించాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ భాస్కర్ రెడ్డి, ఎంపీడీఓ బుర్రి చంద్రశేఖర్, ఈపిఓఆర్డీ టి.సుకుమార్, సీనియర్ అసిస్టెంట్ కోటిరెడ్డి, టైపిస్ట్ రమణ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలి



నగరం, మేజర్‌న్యూస్‌: తక్కువ పెట్టుబడితో అధిక ఉత్పత్తి, నికరాదాయం పొందేందుకు ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బోరమాదిగపల్లి, బెల్లంవారిపాలెం గ్రామాల్లో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. నవధాన్యాల సాగులో 9 నుంచి 25 రకాల విత్తనాలు కలిపి ఎకరాకు 12 కిలోల వంతున పచ్చిరొట్ట విత్తనాలుగా తొలకరి వర్షాలకు ముందే చల్లుకోవాలని, ఇప్పటి వరకు ఈ-కేవైసీ చేయించని రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల్లో పూర్తిచేసికోవాలన్నారు. వరి విత్తనాలు బిపిటి 5204, ఎంటియు 1061 రకాలు కిలో 1కి ఐదు రూపాయిల సబ్సిడీతో అందుబాటులో ఉన్నాయని, సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసికోవాలని, పంట సాగుపై చర్చించి వ్యవసాయ అనుబంధ శాఖల పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి కె. నాగశ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ పి. శివరాంబాబు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం. లీలావరప్రసాద్, కూటమి ప్రభుత్వ నాయకులు పి. వీరయ్య, జె. సురేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రోజురోజుకు తగ్గుతున్న పొగాకు ధరలు



కొండపి, మేజర్‌న్యూస్‌: రోజు రోజుకీ పొగాకు ధరలు పతనమౌవు తున్నాయని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డి అన్నారు. స్థానిక పొగాకు వేలం కేంద్రం లో పొగాకు రైతులతో బుధవారం కే.వీరారెడ్డి సమావే శమై మాట్లాడారు. పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ధరల సమస్య గురించి ఈనెల 20వ తేదీన ఒంగోలు మల్లయ్య లింగం భవనంలో నిర్వహించే రైతు సదస్సుకు రైతులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. పొగాకు ఉత్పత్తి ఖర్చులు పెరిగి ధరలు తగ్గిపోవడం వలన రైతులు నష్టాలు బాట పట్టారన్నారు. గత రెండు సంవత్సరాలు పొగా కు ధరలు లాభాలు రావడంతో చిన్న సన్నకారు రైతులు సైతం మిగతా పంటలకు ధరలు లేక ఈ సంవత్సరం అధిక మొత్తంలో పొగాకు సాగు చేశారని తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని వేలం కేంద్రాల పరిధిలోని రైతులు, రైతు ప్రతినిధులు సమావేశంలో పాల్గొని రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం చర్చించి భవిష్యత్తు కార్యక్రమం రూపొందించ బడుతుంది తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రప్ర దేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వీరారెడ్డితో పాటు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆర్.లక్ష్మి, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, రైతులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

అద్దంకి, మేజర్‌న్యూస్‌: అద్దంకి సింగరకొండ రోడ్డు లోని చైతన్య మహిళా మండలి స్వచ్ఛంద సంస్థ ఆధ్వ ర్యంలో గల బధిరుల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు శ్రీ విశ్వకర్మ సిద్ధు సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒకటి నుండి 5వ తరగతి పిల్లలకు ఉచితంగా నోట్ బుక్స్, పలకలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాప కులు సిద్దు సుబ్బారావు పాఠశాల నిర్వాహకులు పూనూరి ఆరోగ్యం సేవా ట్రస్టు డైరెక్టర్లు మరియు పాఠశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పిల్లల మధ్య ఇలాంటి సేవా కార్యక్రమాలు ట్రస్టు ద్వారా నిర్వహించడం చాలా సంతోష కరంగా ఉందని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనం తరం సింగర కొండలో ని చైతన్య మహిళా మండలి ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల పునరావాస కేంద్రంలో గల అనాధ చిన్నారులకు కూడా విశ్వకర్మ సిద్ధు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది.

## శవ రాజకీయాలు చేస్తున్న జగన్‌రెడ్డి: అర్వపల్లి



బల్లికురవ, మేజర్‌న్యూస్‌: అరాచక శక్తులను ప్రోత్సహిం చడానికి జగన్ పర్యటనలు చేస్తు న్నా డని రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి అర్వపల్లి అంజనేయులు అన్నారు. బుధవారం జగన్ పర్యట నపై పత్రిక ప్రకటన విడుదల చేశారు. శవ రాజకీయాలు చేయటం జగన్‌కి అలవాటని శవరాజకీయం చేయడానికి వెళ్లి ఒక మనిషిని శవంగా మార్చి వేశాడని జగన్ రాత్రి చంపి పొద్దున్నే దండ వేసే టైపని నాగమల్లేశ్వరరావు చావుకి జగనే కారణమని రాజారెడ్డి రాజ్యాంగాన్ని జగన్ అమలు చేశాడని తెలిపారు. సత్తెనపల్లికి ఓదార్పు యాత్ర చేస్తున్న జగన్రెడ్డి జగన్ వైనాట్ 175 అని ఫేక్ పబ్లిసిటిని నమ్మి బెట్టింగ్ కాసి అప్పుల పాలైన బెట్టింగ్ రాయుడు మల్లేశ్వరావుని ఏడాది క్రితం చనిపోతే ఇప్పుడు శవ రాజకీయం చేస్తున్నాడని, వైసిపి ఉప సర్పంచ్ మల్లేశ్వరరావు మరణానికి కూటమి ప్రభుత్వమే కారణం అంటు నానాయాగి చేస్తున్నాడని మరి అతను చనిపో యింది. బెట్టింగ్ వల్లని అప్పటికి జగనే అధికారం లో ఉన్నదని కూటమి అధికారంలోకి వచ్చింది 2024 జూన్12నని మల్లేశ్వరరావు గడ్డి మందు తాగింది జూన్ 5నని చనిపోయింది జూన్ 9నని అంజనేయులు అన్నారు.

## 'తల్లికి వందనం' హర్షణీయం

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్‌: రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకం ద్వా రా ఒకే కుటుంబంలో చదువుకుంటున్న విద్యార్థులైన బాల బాలి కలకు ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్క విద్యా ర్థికి రూ. 13వేలు చొప్పున ఇంటిలో ఎంతమంది ఉంటే అం తమ ంది విద్యార్థులకు రూ. 13వేలు చొప్పున ప్రతి కుటుం బానికి ఆర్థిక సాయం అందించడం పట్ల మండల ప్రజలు ఆనం దోత్సాహాలతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. లబ్ధి పొందిన ప్రతి కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబుకు కృతజ్ఞతాభివందనలు తెలియజేస్తున్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సిబ్బంది కృషి చేయాలి: తహశీల్దార్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సిబ్బంది కృషిచేయాలని మండల తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్ అన్నారు. బుధవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో భాద్యతలు స్వీకరించిన తహశీల్దార్ హుస్సేన్‌ను గ్రామరెవెన్యూ అధికారులు రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం విఆర్వోలతో సమావేశం నిర్వహించిన తహశీల్దార్ మాట్లాడుతూ గ్రామాల్లో రైతులకు ప్రజలకు అందుబాటులో ఉండి భూముల వివాదాలకు తావులేకుండా సక్రమంగా ఉన్న భూసమస్యలను పరిష్కరించాలని రైతుల ప్రజల రెవెన్యూ సమస్యల సత్వర పరిష్కారానికి కృషిచేయాలని ప్రభుత్వ రెవెన్యూ పశువుల బీడుభూములు ఆక్రమణలకు గురికాకుండా చూడాలని అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్యలను తనదృష్టికి తీసుకురావాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్, గ్రామరెవెన్యూ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# చెంచులగూడెంలో 'ధర్తి ఆబ భగీ దరి అభియోన్'పై అవగాహన



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని నల్లగుంట్ల, చిలకచర్ల చెంచు గూడెం నందు ధర్తి ఆబ భగీ దరి అభియోన్ కార్యక్రమంపై చెంచులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్యఅతిథిగా మండల డిప్యూటీ తహసిల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రవేశపెట్టిన 17 మంత్రిత్వ శాఖల మౌలిక సదుపాయాల గురించి చెంచులకు వివరించడం జరిగింది. ఈ 17మౌలిక సదుపాయాలై నటువంటి ప్రతి ఒక్కరికి పక్క ఇల్లు మంచినీళ్లు కొళాయి విద్యుత్తు పక్క రహదారులు ఆయుష్మాన్ భవ కార్డులు రేషన్ కార్డులు క్యాష్ సర్టిఫికెట్లు ఉజ్వల భవిష్యత్ గ్యాస్ సిలిండర్ ఆధార్ కార్డు లేని వారు ఆధార్ తీయించుకోవాలని వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ జవహర్ లాలు నాయక్, అగ్రికల్చర్ ఏఈఓ చైతన్య కుమార్, ఐటిడిఏ ఉపాధి హామీ పథకం సాంకేతిక సహాయకులు షేక్ లాల అహమ్మద్. హౌసింగ్ ఏఈ బి.శివశంకర్, పంచాయతీ కార్యదర్శులు శివ కోటేశ్వరరావు, రంగయ్య, టీచర్ మంతయ్య, వీఆర్వో చెన్నయ్య, సచివాలయం సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగినది.

## విశ్వకర్మ సిద్దు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వితరణ



పంగులూరు, మేజర్ న్యూస్: శ్రీ విశ్వకర్మ సిద్దు సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో సమాజానికి అవసరమైన ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు సిద్దు వెంకట సుబ్బారావు అన్నారు. అద్దంకి లోని చైతన్య మహిళా మండలి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గల బదిరుల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు శ్రీ విశ్వకర్మ సిద్దు సేవ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఒకటి నుండి 5వ తరగతి పిల్లలకు ఉచితంగా నోట్ బుక్స్ పలకలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ విశ్వకర్మ సిద్దు సేవాట్రస్ట్ వ్యవస్థాపకులు సిద్దు సుబ్బారావు, పాఠశాల నిర్వాహకురాలు ఆరోగ్యం సేవా ట్రస్టు డైరెక్టర్లు, పాఠశాల విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం సింగరకొండలోని చైతన్య మహిళా మం డలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల పునరావాస కేంద్రంలో గల అనాథ చిన్నారులకు కూడా విశ్వ కర్మ సిద్దు సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు.

## సజ్జల రామకృష్ణారెడ్డిని కలసిన విద్యార్థి విభాగం అధ్యక్షులు తంగిరాల



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: తాడేపల్లి వైయస్ ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర వైకాపా సమ న్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డిని మర్యాదగా పూర్వకంగా బుధవారం వైకాపా విద్యార్థి విభాగం మండలాధ్యక్షులు తంగిరాల బ్రహ్మారెడ్డి కలిసి అభినందనలు తెలిపారు. వీరితో పాటు కొనకనమిట్ల వైకాపా నాయకులు పొనుగోటి అంజిరెడ్డి ఉన్నారు.

# విద్యా పథకాలపై అవగాహన కల్పించాలి

సి.యస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని జిల్లాపరిషత్ ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశం బుధవారం మండల విద్యావనరుల కేంద్రం నందు జరిగినది. ఈసమావేశంలో ఎంఇఓలు ప్రసాదరావు, కొండారెడ్డి మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు తమపాఠశాలల పరిధిలో డ్రాపవుట్స్ పిల్లలను గుర్తించి పాఠశాలలో చేర్పించడానికి కృషిచేయాలని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న విద్య,మధ్యాహ్న భోజన పథకం, విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు అందిస్తున్న విద్యాసంక్షేమ పథకాలు గురించి గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించి పాఠశాలల్లో విద్యార్థుల నమోదును పెంచాలని అన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులచే యోగా నిర్వహించాలని ప్రతిరోజూ అరగంట సమయం యోగాకు కేటాయించి ప్రభుత్వ యోగాంధ్ర లక్ష్యానికి ప్రధానోపాధ్యాయులు కృషిచేయాలని సూచించారు. అదేవిధంగా ఇటీవల ప్రభుత్వం తల్లికివందనం పథకం కింద అర్హత కలిగి నగదు జమ కాని తల్లుల వివరాలు పంపించాలని జులై 5వతేది నిర్వహించే మెగా పిటియం సమావేశాలకు విద్యార్థులను తల్లిదండ్రులను సమాయత్తం చేయాలని విద్యామిత్రకిట్లు పూర్తిస్థాయిలో పంపిణీ చేయాలని ఎంఇఓలు సూచించారు. ఈ సమావేశంలో ఎంఇఓలు జె.ప్రసాదరావు, ఆర్.కొండారెడ్డి, ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మర్రిపూడిలో ఒకరి దారుణహత్య






మర్రిపూడి, మేజర్‌న్యూస్:స్థానిక లక్ష్మీ నరసింహస్వామి కొండ సమీపంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో కంభం మండలం తురుమెళ్ళ గ్రామానికి చెందిన రాజశేఖర్ గత 14 సంవత్సరాలుగా విద్యాశాఖ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు భార్య ,కుమార్తె ఉన్నారు. అయితే విధి నిర్వహణలో ఉన్న రాజశేఖర్ బుధవారం స్థానిక లక్ష్మీ నరసింహ స్వామి కొండ వద్ద విగత జీవిగా కనిపించారు. ఆయనను గుర్తు తెలియని వ్యక్తులు మర్మాంగా లను కోసి అత్యంత కర్కాశంగా చంపారు. సమాచారం తెలుసుకున్న కనిగిరి డిఎస్‌పి సాయిఈశ్వర్ యశ్వంత్, పొన్నలూరు ఎస్సై అనూప్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని హత్య జరిగింది ప్రదేశాన్ని పరిశీలించి పలు ఆధారాలు సేకరించారు. అతి త్వరలోనే హత్య చేసిన వారిని పట్టుకుంటామని చెప్పారు. మండలంలో అతి కిరాతకంగా, అత్యంత కర్కశంగా ఓ వ్యక్తిని హత్య చేశారని విషయం తెలు సుకున్న మండల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.

## వైకాపా రాష్ట్ర అంగన్వాడీ వింగ్ కార్యదర్శిగా ఉడుముల వరలక్ష్మమ్మ



పొదిలి, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అంగన్వాడీ కార్యదర్శిగా ఉడుముల వరలక్ష్మమ్మ నియమితులయ్యారు. బుధవారం ప్రకటించిన వైఎస్సార్ సీపీ అనుబంధ కమిటీలలో మార్కాపురం నియోజకవర్గంలో పార్టీ కోసం అహర్నిశలు కష్టపడినందుకు గుర్తింపుగా ఉడుముల వరలక్ష్మికి పదవి దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వైసీపీ అనుబంధ కమిటీలో తనకు స్థానం కల్పించడం అభినందనీయమన్నారు. తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయనున్నారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి తన వంతు గట్టి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కంకణాలకు కన్నీటి వీడ్కోలు



పొదిలి, మేజర్ న్యూస్: మాజీ శివాలయం చైర్మన్ కంకణాల రమేష్ భౌతికకాయాన్ని బుధవారం గిద్దలూరు, కంభం మాజీ శాసనసభ్యులు అన్నా వెంకట రాంబాబు, ఉడుముల శ్రీనివాసరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, శివాలయం చైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య తదితరులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. తదుపరి నాయకులు, కుటుంబ సభ్యులు కంకణాల రమేష్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు.

## ప్రభుత్వం మహిళలకు కనిపిస్తున్న కుట్టుశిక్షణను సద్వినియోగం చేసుకోవాలి



పొదిలి, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విశ్వనాథపురం కాలేజీలలో ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఉచిత కుట్టుమిషన్‌లో శిక్షణ తీసుకొని మహిళలు ఆర్థికంగా ఎదిగి తమ కాళ్లపై నిలబడాలని కోరారు. కార్యక్రమంలో నగర పంచాయతీ మేనేజర్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## వెంకటరెడ్డికి కృష్ణకిషోర్ నివాళి

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దఓబీనేనిపల్లె గ్రామంలో టీడీపీ నాయకులు కంది కొండారెడ్డి తండ్రి పెద్ద వెంకట రెడ్డి (85) స్వర్గస్థులయ్యారు. వారి మృతి పట్ల గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణకిషోర్‌రెడ్డి విచారం వ్యక్తం చేస్తూ వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. వారితో పాటు కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనిశ్వర రెడ్డి స్థానిక నాయకులు నివాళులర్పించారు.



## ఐవైసి జాతీయ అధ్యక్షుడు ఉదయ్‌భాను ఛిబ్‌ను కలిసిన పాలపర్తి విజేష్‌రాజ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా జూన్ 19వ తేదీన ఢిల్లీలో భారతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరగనున్న 'మహా రోజ్గార్ మేళా' ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మహా ఉపాధి మేళా లక్షలాది నిరుద్యోగ యువతకు కొత్త అవకాశాల తలుపులు తెరచనుంది. ఈ నేపథ్యంలో 'యంగ్ ఇండియా కే బోల్' జాతీయ ఫైనలిస్ట్ బృందంలోని సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పాలపర్తి విజేష్ రాజ్, న్యూఢిల్లీలోని భారతీయ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో ఐవైసి జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను ఛిబ్‌ను కలిశారు. ఈ సమావేశంలో రేపు జరగబోయే జాబ్ మేళా సందర్భంగా యువజన కాంగ్రెస్ స్వచ్ఛంద బృందం చేయవలసిన కీలక బాధ్యతలపై ఉదయ్ భాను ఛిబ్ ప్రత్యేక దిశానిర్దేశం చేశారు. ఇలాంటి బృహత్తర ఉపాధి మేళా ద్వారా యువతకు నికరమైన అవకాశాలను అందించడంలో భాగస్వామ్యం కావడం గర్వంగా ఉంది అని విజేష్ రాజ్ అన్నారు. ఈ మేళా భారత యువతకు భవిష్యత్తు నిర్మాణంలో ఒక మైలురాయిగా నిలవనుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## 'అంతర్జాతీయ యోగా డే' ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలి





### వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశం

ఒంగోలు, మేజర్‌న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనే వారికి అవసరమైన సాధన, సర్టిఫికెట్ల ప్రదానంపై మరింతగా దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చెప్పారు. బుధవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్‌కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ హాజరైయ్యారు. యోగాసనాల్లో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని వేదికల వారీగా ట్యాగ్ చేసి, సకాలంలో వచ్చి పాల్గొనేలా పర్యవేక్షించాలని విజయానంద్ చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ డిఎం హెచ్వో వెంకటేశ్వర్లు, డిఈవో కిరణ్ కుమార్, బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు, జిల్లా ఆయుష్ విభాగ సీనియర్ వైద్యులు భీమ్‌నాథ్, డిఆర్డిఏ పి.డి నారాయణ, మెప్మా పిడి శ్రీహరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## దేవరంపాడు గ్రామ పరిధిలో భూములు పరిశీలించిన జేసి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గుండాయపాలెం మజరా దేవరంపాడు గ్రామం నందు సర్వేనెం.449/ఏలోని ప్రభుత్వ భూముల్లో పర్యాటక కేంద్రం, బకింగ్ హామ్ కెనాల్‌పైన బ్రిడ్జి నిర్మాణం చేయుట నిమిత్తం జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ భూములను పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణాలను చేపట్టుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జేసి వెంట ఒంగోలు రెవిన్యూ డివిజనల్ అధికారి, ఒంగోలు రూరల్ తహశీల్దారు, రెవిన్యూ, సర్వే శాఖ సిబ్బంది, గ్రామ పెద్దలు ఉన్నారు.




## పూర్ణచంద్రరావు బృందానికి అవార్డులు ప్రదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : బుధవారం విజయవాడలో జరిగిన అవార్డు ఫంక్షన్ నందు ప్రకాశం జిల్లా తరుపున యోగ సాంగ్ కాంపిటీషన్లో గెలుపొందిన శీలం శ్రీనివాసరావుకి, యోగ స్కిట్ కాంపిటీషన్‌లో గెలుపొందిన పూర్ణచంద్రరావు బృందానికి అవార్డులు ప్రదానం చేశారు. రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌ల చేతుల మీదుగా అవార్డులు ప్రదానం చేసిన అభినందనలు తెలియజేశారు.

## బూచేపల్లికి కృతజ్ఞతలు తెలిపిన మండల అనుబంధ అధ్యక్షులు



తాళ్ళూరు, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికు ఆపార్టీ తాళ్ళూరు మండల అనుబంధ విభాగం మండల రైతు విభాగం అధ్యక్షుడు గువ్వల వెంకట శ్రీనివాసులు రెడ్డి, స్టూడెంట్ విభాగం అధ్యక్షుడు కైపు అశోక్ రెడ్డి, వైఎస్సార్ టీయూసీ అధ్యక్షుడు అనుపర్తి యోహాను, మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ లతీఫ్ (బచ్చా), ఉపాధ్యక్షుడు ఆలోకం హరిబాబులు బుధవారం కృతజ్ఞతలు తెలిపారు. దర్శి లోని పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి వెళ్లి తమ కు మండల స్థాయిలో పలు విభాగాల అధ్యక్షులుగా పదవి వచ్చేలా కృషి చేసినందుకు ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిను గజమాలతో సన్మానించారు. తాళ్ళూరు మండలపార్టీ అధ్యక్షుడు తూము వెంకట సుబ్బారెడ్డి,జిల్లా సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు మారం ఇంద్రసేనారెడ్డి, నాయకులు సంగు కొండారెడ్డి, కటకం శెట్టి శ్రీనివాసరావు, పూనూరి దేవదానం,కొర్రపాటి విష్ణు, ప్రభుదాసు, కోటేష్, జాష్టి జనార్ధన్, షేక్ కాలేషా తదితరులు పాల్గొన్నారు.

## బత్తాయి తోటపై అర్ధరాత్రి బీభత్సం

### జెసిబితో 270 చెట్లు, కంచె రాళ్లు కూల్చివేత

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు అబ్బూరి శేషయ్య





పామూరు, మేజర్‌న్యూస్: వగ్గంపల్లి పంచాయతీ పరిధిలోని గుమ్మలంపాడు రెవెన్యూ గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి బీభత్సం చోటుచేసుకుంది. సర్వే నెంబర్లు 2, 4, 5లో సాగులో ఉన్న బత్తాయి తోటపై గుర్తుతెలియని దుండగులు జేసిబితో దాడికి దిగి 275 చెట్లు, తోట చుట్టూ వేసిన 145 కంచె రాళ్లను కూల్చివేశారు. రాత్రి వేళ తోటకే వచ్చి భోజనం చేసి అసభ్యంగా ప్రవర్తించిన అనంతరం ఈ చర్యకు పాల్పడ్డారని బాధితుడు తెలిపారు. ముందుగానే ప్రణాళిక ప్రకారం వచ్చి తోటను నాశనం చేశారు. చెట్లు మాకు పిల్లల్లా ఎన్నో ఏళ్లు కష్టపడి పెంచుకున్నామని, ఒక్క రాత్రిలో మా జీవితాన్ని నాశనం చేశారంటూ బాధితుడు అబ్బూరి శేషయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రకాశంజిల్లా మైనారిటీ ప్రధానకార్యదర్శిగా షేక్ మహబూబ్ వలి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తుమ్మలచెరువు గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ వలి ప్రకాశంజిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ ప్రధానకార్యదర్శిగా నియమితులు అయిన సందర్భంగా అభినందన కార్యక్రమం తుమ్మలచెరువు గ్రామం లో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా విచ్చేసి జిల్లామైనారిటీ ప్రధానకార్యదర్శిని శాలువతో సత్కరించి అభినందించారు అనంతరం జిల్లాఅధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వై ఎస్ షర్మిల అవ్వడం కచ్చితం అని అన్నారు, రేపు ఒంగోలు లో జరగబోయే ర్యాలీకి తర్లుపాడు మండలం లోని అన్ని గ్రామాల్లో గల కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలనీ పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిఅధ్యక్షులు మహబూబ్ వలి, మహిళా అధ్యక్షురాలు షాజహాన్, తర్లుపాడు మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, మార్కాపురం టౌన్ అధ్యక్షులు మహబూబ్ వలి కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్న ఊట్ల



సంతమాగులూరు మేజర్ న్యూస్: మండల వైసీపీ కన్వీనర్. ఊట్ల నాగేశ్వరరావు మండలం లోని పుట్ట వారి పాలెం లో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి మ్రొక్కులు తీర్చుకున్నారు గంగమ్మ తల్లికి గ్రామ ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో తిరునాళ్ల మహోత్సవం నిర్వహించడం ఆనందకరమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట సన్న బోయిన సురేంద్ర కొల్లి వెంకట్రావు గుర్రం కొండలు గోలి రామారావు సజ్జల పిచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## జూలై 2న పుట్టావారిపాలెంలో సిపిఐ మహాసభ

సంతమాగులూరు మేజర్ న్యూస్: జూలై 2వ తేదీన మండలంలోని పుట్టవారిపాలెం గ్రామంలో అద్దంకి నియోజకవర్గ సిపిఐ మహాసభను నిర్వహించనున్నట్లు బాపట్ల జిల్లా సిపిఐ కార్యదర్శి తన్నీరు సింగరకొండ తెలిపారు మండలంలోని కొమ్మాలపాడు గ్రామంలో నేషనల్ ల్యాబ్ ప్రాంగణంలో అద్దంకి నియోజకవర్గం కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సిపిఐ కార్యదర్శి మల్లెల ఏసోబు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పూర్ణచంద్రరావు షేక్ ఖాదర్ బాషా కాలేషా గారి వలి తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

- ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి డిమాండ్

కనిగిరి, మేజర్‌న్యూస్: పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనీ ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వడ్డే హనుమారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కనిగిరి పొగాకు వేలం కేంద్రాన్ని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దేవర సుబ్బారెడ్డి నాయకులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది ఒక్కొక్క పొగాకు బ్యార్ని రైతుకు 6లక్షలకు పైగా పెట్టుబడులు అయ్యాయని, లో గ్రేడ్ పొగాకు



కొనుగోలు జరగటం లేదని, గ్రేడ్ 1 పొగాకు ధరలు కూడా అంతంత మాత్రం గానే ఉన్నాయని అన్నారు. ఎక్సైజ్ డ్యూటీ పేరుతో లక్షల కోట్ల రూపాయలు ఆదాయం పొందుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించడంలో ఆసక్తి చూపటం లేదని విమర్శించారు. పొగాకు గిట్టుబాటు ధర కోరుతూ ఈనెల 20 తేది ఉదయం 10 గంటలకు ఒంగోలు మల్ల లింగం భవనంలో సదస్సు జరుగుతుందని సదస్సుకు పొగాకు రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం కార్యదర్శి గుజ్జుల బాల్రెడ్డి, పి.కొండయ్య, వాసు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కళ్యాణ్, ఏఐటియుసి నాయకులు ఖాసీం పీరా తదితరులు ఉన్నారు. అనంతరం వేలం కేంద్రం కార్యనిర్వహణ అధికారి కోటేశ్వరావును కలిసి పొగాకు రైతుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## మొగల్లూరు, మరుపుకుంట్ల గ్రామాల్లో 'పొలం పిలుస్తుంది'




వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలోని మొగల్లూరు, మరపగుంట్ల గ్రామాలలో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శిల్ప, వ్యవసాయ శాఖ సిబ్బంది, వెటర్నరీ సిబ్బంది పాల్గొన్నారు. ఏవో మాట్లాడుతూ పంట సాగు పత్రాలు గురించి వివరించారు. అలాగే అన్నదాత సుఖీభవ గురించి వివరించారు. భూసార పరీక్ష పత్రాల ఆధారంగా ఎరువులు వేయాలని తెలిపారు. పచ్చి రొట్టె ఎరువులు వాడటంతో వచ్చే ప్రయోజనాల గురించి తెలిపారు. అలాగే జీలుగా, జనుము విత్తనాలు కావాల్సిన రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో విఎఎలు ఎం.ఈశ్వర్ రెడ్డి, యాస్మిన్, ఎఇఒ భాగ్యలక్ష్మి, రెండు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కొల్లూరు, ఈపూరు గ్రామాల్లో...



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు,ఈపూరు గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం కొల్లూరు మండలం వ్యవసాయ శాఖ అధికారి వి . నరేంద్రబాబు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో నరేంద్ర బాబు మాట్లాడుతూ గ్రామ రైతులకు కౌలుదార్ గుర్తింపు కార్డులపై అవగాహన కలిగించారు.వాటి వల్ల ఉపయోగాలను రైతులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఆయాగ్రామ రైతులు వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఇళ్ల స్థలాల కోసం తహసీల్దార్‌ను కలసిన డ్రైవర్లు

పామూరు, మేజర్‌న్యూస్: జనసేన పామూరు మండల సీనియర్ నేత షేక్ సందాని ఆధ్వర్యంలో పామూరు టాక్సీ స్టాండ్ డ్రైవర్లు తహసీల్దార్ రామచంద్రుని వాసుదేవరావును కలిసి ఇళ్ల స్థలాల కేటాయింపుపై బుధవారం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సందాని మాట్లాడుతూ ఎన్నాళ్లుగా పట్టణంలో వాహన సేవలందిస్తూ జీవనం సాగిస్తున్న డ్రైవర్లకు ఇళ్ల స్థలాలు ఇప్పటివరకు లభించలేదని, ప్రభుత్వం ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. తమ వృత్తి ఒకటే ఆధారంగా ఉన్న పరిస్థితుల్లో కూలీల కంటే వెనుకబడి పోయామని డ్రైవర్లు వేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సోమిరెడ్డి సురేష్, జగదాబి శివాజీ, బొద్దు సుబ్బారావు, బుజ్జి జంషీర పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నివారణ ప్రధాన లక్ష్యం





బాపట్ల, మేజర్‌న్యూస్: మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో నివారించడమే లక్ష్యంగా, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డ్యూడి ఆదేశాల మేరకు, బాపట్ల జిల్లా రైల్వే స్టేషన్ లో రైళ్లలో ప్రజల బ్యాగులను రైల్వే,సివిల్ పోలీసులు, ఈగల్ టీం సభ్యులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బిలా స్పూర్ తిరుపతి రైలును ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఎక్కడ ఎటువంటి మాదకద్రవ్యా లాంటివి కనిపించకపోవడంతో ప్రజల వద్ద ఉన్న బ్యాగులు సూటి కేసులను పోలీసులు తనిఖీ చేశారు. తనిఖీలలో పట్టణ ఎస్ఐ విజయ్ కుమార్, ఆర్పిఎఫ్ సీఐ చంద్రశేఖర్, ఎస్సై మనో జ్ కుమార్ రెడ్డి, జిఆర్పి ఎస్ఐ సరస్వతి, పోలీస్ సిబ్బంది, స్నిఫర్ డాగ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ కప్పగంతులకు సైదా అభినందనలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: కవిగా, రచయితగా, వ్యాఖ్యాతగా, పరిశోధనల పర్యవేక్షకునిగా, ప్రిన్సిపాలుగా పనిచేస్తూ 'ఆసియా ఖండస్థాయి ప్రశంసనీయ వ్యక్తుల'జాబితాలో (ఆసియన్ అడ్మిరబుల్ అచివర్స్ 2025) స్థానం సంపాదించుకున్న శ్రీసాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదనశాస్త్రిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ సైదా ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ వ్యవహారాల పరిశీలనలో బుధవారం మార్కాపురం వచ్చిన షేక్ సైదా ప్రత్యేకంగా శ్రీసాధన డిగ్రీ కళాశాలను సందర్శించి డాక్టర్ కప్పగంతులను అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మధుసూదన్ చేసిన కృషిని పరిశీలించిన షేక్ సైదా వెనుకబడిన పశ్చిమ ప్రకాశం నుండి విద్యా, సామాజిక, సాంస్కృతిక రంగాలలో పనిచేస్తూ ఖండాంతర గుర్తింపు సాధించడం గర్వకారణమని ప్రశంసించారు. విద్యా, సాహిత్య రంగాలలో అంకిత భావంతో పనిచేస్తున్న మరింతమందికి ఈ గుర్తింపు స్ఫూర్తి నింపుతుంది సైదా పేర్కొన్నారు.

## అమిగోస్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం



కనిగిరి, మేజర్‌న్యూస్: అమిగోస్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమని మానసిక వికాస కేంద్రం ప్రిన్సిపాల్ సునీతారెడ్డి తెలిపారు. బుధవారం అమిగోస్ ఫౌండేషన్ తరుపున కనిగిరి మానసిక వికాస కేంద్రం పాఠశాలకు ఇన్వెర్టర్ బాటరీ విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మానసిక వికాస కేంద్రం ప్రిన్సిపాల్ సునీతా రెడ్డి, పాఠశాల అధ్యాపకులు మాట్లాడుతూ విద్యుత్ కోతలతో సమస్యలు ఎదురు కొంటున్న తమకు ఉపయోగకరమైన ఇన్వెర్టర్ బ్యాటరీ బహుకరించినందుకు అమిగోస్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అమిగోస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు. అమిగోస్ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ మానసిక వికాస కేంద్రంకి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడు కొనసాగిస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అమిగోస్ ఫౌండేషన్ సభ్యులు ఉప్పల నారాయణ గుప్తా, నూకతోటి ఆదినారాయణ, తిప్పులూరి శ్రీను, ములే తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కౌలుదారులు ప్రభుత్వ పథకాలకు అర్హులే




ముండ్లమూరు, మేజర్‌న్యూస్: కౌలు రైతులందరూ ప్రభుత్వ పథకాలు కు అర్హులు అని కౌలు రైతులు సాగు దారు హక్కు పత్రాల కోసం రెవెన్యూ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఏ.తిరుమలరావు కోరారు మండలంలోని పసుపుగల్లు కెల్లంపల్లి గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంను నిర్వహించారు. జిల్లా వనరు వనరుల శాఖ వ్యవసాయ అధికారిణి శేషమ్మ మాట్లాడుతూ కంది, వరి, మొక్కజొన్న పంటల్లో రైతులు పాటించాల్సిన పద్ధతుల గురించి ఆమె వివరించారు. విత్తన శుద్ధి చేయడం వలన పంటలలో చీడపీడలను నివారించవచ్చునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సంచాలకులు గిరిబాబు నరేంద్ర, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది



నిజాంపట్నం, మేజర్ న్యూస్: శాస్త్రవేత్తల మరియు వ్యవసాయ అధికారుల సూచనలు రైతులు పాటించినప్పుడే వ్యవసాయం లాభసాధిగా ఉంటుందని మండల వ్యవసాయ అధికారి సిహెచ్. విజయరాజు తెలియజేశారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం బాబాజీ పాలెం మరియు నిజాంపట్నం మూడవ రైతు సేవ కేంద్రం పరిధిలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత, విత్తనాల శుద్ధి, భూసార పరీక్షలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నిజాంపట్నం మూడవ వి ఏ ఏ సుధారాణి, మండల పరిధిలో పని చేస్తున్న ఇతర వి ఏ ఏ లు, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

## పల్లికోనలో పుస్తకాల పంపిణీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండలం లోని పల్లికోన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎంపీటీసీ సభ్యులు దున్న తిరుపతి బాబు ఆధ్వర్యంలో పుస్తకాలు, సమ దుస్తుల కిట్ లను బుధవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలోఎంపీటీసీ దున్నా తిరుపతి బాబు, వెంకటేశ్వరరావు మాస్టర్,పులివర్తి సాల్మన్ రాజు మాస్టర్,స్కూల్ కమిటీ చైర్మన్ రావూరి నవీన్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

## 'తల్లికి వందనం' పథకం అమలుపై తెలుగు మహిళలు హర్షం

సంతనూతలపాడు, మేజర్ న్యూస్: మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు నార్నే మాధవి లత ఆధ్వర్యంలో ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధముగా తల్లికి వందనం పథకాన్ని అమలు పరచటం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడికి తెలుగు మహిళలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి అభిమానులు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# షాదీఖానా నిర్మాణం పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు

◆ కాంగ్రెస్ నేత విమర్శలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణంలోని నడిబొడ్డులో ఉన్న షాదీ ఖానా నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాకపోవడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. గత ప్రభుత్వాలు మరియు ప్రస్తుత ప్రభుత్వం ఈ నిర్మాణాన్ని పూర్తిచేయకుండా నిర్లక్ష్యం వహించడంపై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాట్లాడుతూ యమలీల సినిమాలో ఉన్న డైలాగ్‌నే గుర్తు వస్తుంది అని విమర్శించారు. 'చెల్లికి మళ్లీ మళ్లీ పెళ్లి అన్నట్టుగా ప్రతి ప్రభుత్వం కొత్తగా శంకుస్థాపన చేస్తూనే ఉంది కానీ పూర్తి చేయడం మాత్రం లేదు' అని ఎద్దేవా చేశారు. గతంలో మాజీ ఎమ్మెల్యే కేపీ కొండారెడ్డి హయాంలో షాదీ ఖానా నిర్మాణానికి శంకుస్థాపన జరగగా, తర్వాత వచ్చిన కందుల నారాయణరెడ్డి ప్రభుత్వం కూడా మరోసారి శంకుస్థాపన చేసి నిర్మాణాన్ని పూర్తి చేయలేదు. ఇటీవలి ప్రభుత్వంలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి కూడా ఇదే హామీ ఇచ్చి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని అన్నారు. "పక్కనే ఉన్న టీటీడీ కళ్యాణ మండపం పూర్తయింది, కానీ షాదీ ఖానా మాత్రం అర్ధాంతరంగా నిలిచిపోయింది. రూ.200 కోట్లు మంజూరు అయినా ఆ నిధులు ఎటు వెళ్లాయో ఎవరికీ తెలియదు. కేవలం పిల్లర్లు వేసి, స్లాబ్ వేసి నిర్మాణాన్ని వదిలేశారు," అని తెలిపారు. ఇకపై కూటమి ప్రభుత్వం అయినా షాదీ ఖానాను పూర్తి చేయకపోతే, మైనార్టీ ముస్లింలు ఎమ్మెల్యే ఇంటిని ముట్టడించడానికి కూడా వెనకాడమని హెచ్చరించారు. షాదీ ఖానా నిర్మాణాన్ని పూర్తి చేసి, ముస్లిం సమాజానికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## యారవ శ్రీనివాసులు అమ్మమ్మకు టిడిపి నివాళి

పామురు, మేజర్‌న్యూస్: మండలంలోని కందుల వారి పల్లి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకురాలు మన్నే లక్ష్మమ్మ పెద్దకర్మ బుధవారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మనవడు కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు కుటుంబ సభ్యులతో కలిసి పెద్దకర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ పామూరు మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో పలువురు టీడీపీ నాయకులు హాజరై మన్నే లక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అమ్మమ్మ లేని లోటు యారవ శ్రీనివాసుల ముఖంలో స్పష్టంగా కనిపించింది. విధిగా మౌనంగా నిలబడి ఆమెకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, దారపనేని కొండబాబు, ఇర్రి కోటిరెడ్డి, మన్నే నరసింహులు, గోళ్ళ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర అభివృద్ధి పథకాల కరపత్రాల పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలన 11 సం.రాలు పూర్తి అయిన సంధర్భంగా జాతీయ పార్టీ,రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పురంధేశ్వరి, జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గిద్దలూరు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ప్రజా అభివృద్ధి పథకాలు కర పత్రాల ద్వారా కొప్పువారి బజార్‌లో ఇంటి ఇంటికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా ఎస్‌సి మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు వెంకటేశ్వర్లు, పట్టణ నాయకులు మునగనూరి రామకృష్ణ, పట్టణ బీజేపీ నాయకులు పీరయ్య పాల్గొనడం జరిగింది.

## ఎస్‌బిఐ బ్రాంచ్‌లో రక్తదాన శిబిరం



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురంలోని కాలేజీ రోడ్డులో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బజార్ బ్రాంచ్ 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బ్యాంక్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కార్యక్రమాల్లో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. ఈ రక్తదాన శిబిరంలో బ్యాంకు ఉద్యోగులు, కస్టమర్లు సహా 60 మందికి పైగా పాల్గొని మానవతా దృక్పథాన్ని చాటారు. రక్తదానం చేయడం వల్ల ఒకరి రక్తదానం ముగ్గురి ప్రాణాన్ని కాపాడగలదని ఎస్బీఐ హ్యూమన్ రిసోర్స్ మేనేజర్ శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తమ ఆరోగ్యాన్ని మెరుగు పర్చుకోవచ్చని, అదే సమయంలో ఇతరుల ప్రాణాలను రక్షించవచ్చని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ శిబిరంలో ఉదయాన్నే ప్రారంభమై సాయంత్రం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ మేనేజర్లు హరి, విద్యాసాగర్, శంకర్, స్టాఫ్ యూనియన్ నాయకులు రమ ణారెడ్డి, లక్ష్మణరావు, కొతెర్వ కాశిరెడ్డి, షేక్ గౌస్ బాషా, ఖాతా దారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## అన్నం పరబ్రహ్మ స్వరూపం: బిఎస్ నారాయణరెడ్డి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం కుంటనందు ప్రతి బుధవారం భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తున్న విషయం అందరికీ తెలిసినదే. ఈ బుధవారం బోడె రామచంద్ర యాదవ్ బీసీవై పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వారి పుట్టినరోజు సందర్భంగా ప్రకాశం జిల్లా రాచర్ల మండలం ప్రజా వేదిక టీం వారు భారత దేశ సైనికుడు వినోద్ కుమార్ యాదవ్ శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన అన్న వితరణ ఆశ్రమానికి రూ.6500లు బి.యస్.నారా యణరెడ్డికి ఫోన్ పే ద్వారా అందించారు. అన్న వితరణకు ఆర్థిక సాయం అందించినందుకు శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన అన్న వితరణ కమిటీ సభ్యులు వినోద్ కుమార్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ సెక్రెటరీ విడతల రమేష్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా కార్యవర్గ సభ్యులు బాదుల్లా, విశ్రాంతల వడ్డీ వీరారెడ్డి విశ్రాంత సూపరింటెండెంట్ కాశిరెడ్డి, విశ్రాంత బిఎస్ఎన్ఎల్ అధికారి రామ కృష్ణ, మఠం అధ్యక్షులు పోలయ్య, విశ్రాంత ఆర్మీ ఉద్యోగి లింగారెడ్డి, మాజీ సర్పంచ్ రమణమ్మ, ప్రసూన, అమ్మయ్య, కాశినాయన భక్తులు పాల్గొన్నారు.

# అమ్మగారి పదవీ విరమణ

◆ ఐసిడిసిఎస్‌లో కొనసాగుతున్న వసూళ్ల పరంపర
◆ సెంటర్‌కి పది వందలు ఇవ్వాలని హుకుం జారీ
◆ ఇవ్వకపోతే ఇబ్బందులు తప్పవంటూ హెచ్చరిక

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఐసిడిసిఎస్ ప్రాజెక్టు కార్యాలయం పరిధిలో వసుల పరంపరగ కొనసాగుతూనే ఉంది ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడంతో తమ ఇస్తాను సారంగా అంగన్వాడి కార్యకర్తలు ఆయాల వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నారన్నది బహిరంగ సత్యం. ప్రతి పనిలోనూ పర్సంటేజీలు తీసుకోవడం ఆ అధికారిణి ఆనవాయితీ. ఇవ్వకపోతే ఇబ్బందులు తప్పవని ఆమెకు భయపడి మామూలు కార్యకర్తలు ఇస్తూనే ఉంటారు. దర్శి ఐసిడిఎస్ కార్యాలయం పరిధిలో దరిశి కురిచేడు దొనకొండ తాళ్లూరు ముండ్లమూరు మండలాలు ఉన్నాయి. ఆ మండలాల పరిధిలో గల గ్రామాల్లో బాలింతలు గర్భిణీలకు పౌచికాహారం అందించేందుకు మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాలలో పిల్లలకు అక్షరాభ్యాసం చేసి విద్యాబుద్ధులు నేర్పేందుకు ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ఏర్పాటు చేసింది. ప్రస్తుతం ఆయా మండలాల్లో నలుగురు సూపర్వైజర్లు ముగ్గురు యాక్టివ్ సూపర్వైజర్లు అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షిస్తున్నారు. సిడిపిఓ కార్యాలయం పరిధిలో 334 మంది కార్యకర్తలుగా పనిచేస్తున్నారు. ఆ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారిని ఈ నెలలో పదవీ విరమణ చేయనున్నది. ఆమెకు భారీగా సన్మానం చేయాలని దర్శి కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న అంగన్వాడి కార్యకర్త కొందరు సూపర్వైజర్లు నిర్ణయించుకొని అదే తడవుగా వసూలు దందాకు తెర లేపారు. ఇప్పటికే ప్రతి సెంటర్ నుండి వెయ్యి రూపాయలు పంపించాలని అదికూడా ఫోన్ పేలాంటివి వద్దని డబ్బులే ఇవ్వాలని కార్యకర్తలకు హుకుం జారీ చేశారు అందులోనే కొందరు డబ్బులు ఇవ్వడానికి ఇష్ట పడకపోవటంతో ఆ నోట ఈ నోట బయటకు పొక్కింది. ఇన్ని రోజుల నుండి మనల్ని ఇబ్బందులు గురిచేసిన ఆమె పదవి వివరమునకు మనం డబ్బులు ఎందుకు ఇవ్వాలని డబ్బులు అడిగిన వారిని ఎదిరించినట్లు సమాచారం ఇటువంటివి ప్రాజెక్టు పరిధిలో పునరావృతం కాకుండా చూడాలని పలువురు కోరుకుంటున్నారు.



## ఎండోమెంట్ భూముల పరిశీలన

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పేర్నమిట్ట గ్రామ పరిధిలో గల సర్వే నంబర్లు 8, 565, 357, 542లలో గల ఎండోమెంట్ భూములను బుధవారం సంతనూతలపాడు తాహసిల్దార్ ఎస్.ఎల్.నారాయణ రెడ్డితో కూడిన రెవెన్యూ బృందం పరిశీలించారు. ఆయా సర్వే నెంబర్లులో గల ఎండోమెంట్ భూములు ఆన్లైన్ నిమిత్తం పెర్ణమిట్ట ఎండోమెంట్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏ. ప్రసన్నలక్ష్మి రెవెన్యూ కార్యాలయానికి గతంలో దరఖాస్తులు దాఖలు చేశారు. ఇందు నిమిత్తం తహసిల్దార్ నారాయణరెడ్డి పెర్ణమిట్ట పరిధిలోని ఆయా ఆయా సర్వే నెంబర్లలో గల చెన్నకేశవ, రామలింగేశ్వర స్వాముల ఎండోమెంట్ భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ ఏ.ప్రవీణ్, పేర్నమిట్ట శాఖ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ ప్రసన్న లక్ష్మి, ఆయా ఆలయాల అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి



తాళ్ళురు, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆదేశాల మేరకు పెండింగ్ ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని హౌసింగ్ పీడీ పీ. శ్రీనివాసప్రసాదు సూచించారు. బుధవారం తాళ్లూరు ఎస్సీ కాలనీలో నిర్మాణంలో ఉన్న గృహాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాలనను అనుసరించి త్వరగా పెండింగ్ లో ఉన్న గృహ నిర్మాణాలను పూర్తి చేయాల్సిందిగా సూచించారు. ఎన్టీఆర్, పీఎంఏసీ పథకాల కింద నిర్మిస్తున్న అసంపూర్తిగా పక్కా గృహాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట గృహ నిర్మాణ శాఖ ఏఈ హనుమంతరావు, వర్క్ ఇన్స్పెక్టర్ రవికుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాపి రెడ్డి ఉన్నారు.

# బంగారు బాల్యం యాప్‌పై అవగాహన




కనిగిరి, మేజర్‌న్యూస్: బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా బుధవారం కనిగిరి డివిజన్ ఆర్.డి.ఓ కేశవ వర్ధన్ రెడ్డి,డి.ఎల్.డి.ఓ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి డివిజన్ స్థాయిలో అధికారులకు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు వల్నరబుల్ చిల్డ్రన్ గుర్తుంచుటకు రూపొందించిన యాప్‌పై పవిత్ర ఫంక్షన్ హాల్ నందు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారీయా బంగారు బాల్యం యాప్ గురించి జూమ్ ద్వారా మాట్లాడారు. వల్నరబుల్ చిల్డ్రన్స్‌ను ఈ సర్వే ద్వారా గుర్తిస్తే వారికి ప్రభుత్వం ద్వారాగాని ప్రవేట్ ద్వారా పి4 కార్యక్రమంలో వారికి అవసరమైన సహాయం చేయించి బాలల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయవచ్చునని అన్నారు. బాలలకు సహాయం చేయుటకు ఒక మంచి అవకాశం అని తెలిపారు. ఈ సర్వే సచివాలయం పరిధిలో ఎంఎస్‌కెలు చేయాలని అధికారులు పర్వేక్షించాలని సూచించారు. అనంతరం ప్రకాశం జిల్లా బంగారు బాల్యం నోడల్ అధికారి వి.గిరిధర్ శర్మ, జిల్లా నోడల్ ఎన్‌జిఒ సార్డ్స్ సంస్థ పిడి సునీల్ కుమార్, యాప్ డెవలప్మెంట్ చేసిన ఐటీ వింగ్ అధికారి నాగార్జున యాప్ పై అధికారులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఐసిడిఎస్ పిడి ఎస్.సువర్ణ, కనిగిరి ఎంఆర్ఒ ఎ.వి రవిశంకర్, ఎంపిడిఒ ప్రభాకర్ శర్మ, కనిగిరి డివిజన్ ఎం.పి.డి.ఒలు, ఎం.ఈ.ఒలు, ఐ.సి.డి.ఎస్ సిడిపిఒలు, సూపర్ వైజర్స్, మహిళా పోలీస్‌లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వేస్ట్ పిక్కర్స్ (ప్లాస్టిక్ వ్యర్థాలు) సేకరించే వారికి సాధికారత కల్పించేందుకు సమగ్ర సర్వే



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పురపాలక సంఘం పరిధిలో ఉన్న చెత్త కాగితాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించేవారి వివరాలు నమోదు చేసి వారిని సామాజిక భద్రత పథ కాలలో భాగస్వామ్యం చేయడం కొరకు ఈనెలలో ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చీమకుర్తి పురపాలక సంఘం కమిషనర్ వై. రామకృష్ణయ్య తెలిపారు. నేషనల్ యాక్షన్ ఫర్ మేకనైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం (నమస్తే) పథకం అనేది పొడి వ్యర్థాలను ఏరుకునేవారు, పారిశుధ్య కార్మికులకు, వృత్తి పరమైన గుర్తింపు కార్డులు, సామాజిక భద్రత, ఆర్థిక అభివృద్ధి, ఆరోగ్య ప్రయో జనాలు, నైపుణ్యం మెరుగుదలకు తోడ్పాటు మరియు శిక్షణ అందించడం ద్వారా వారికి సాధికారత కల్పించేందుకు ఉద్దేశించిన పథకం అన్నారు. ఈ పథకం కింద ప్రతి పట్టణంలో పొడి చెత్త ఏరుకునే వేస్ట్ పిక్కర్లను నమస్తే పథకం పేరిట వివరాలు నమోదు చేసుకునేందుకు ఒకయాప్‌ను కూడా రూపొందించామని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రకాశం జిల్లా రిసోర్స్ ఆర్గనైజేషన్‌గా ఎంపిక కాబడిన దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రతినిధులు దార్ల కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్‌ని కలిసి కార్యక్రమం నిర్వహణకు సంబంధిం చిన వివరాలను చర్చించడం జరిగింది. బ్యాంక్ అకౌంట్లు ఆధార్ కార్డులు ఈ శ్రమ కార్డులు లేని వేస్ట్ పిక్కర్ల కు ఈ శిబిరం ద్వారా నమోదు చేసి వారికి గుర్తింపు కార్డులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబి ఆర్సి ప్రతినిది జి.రవితేజ, సానిటరీ ఇన్స్పెక్టర్ వి.రమణరెడ్డిలు పాల్గొన్నారు.

## యాజమాన్య పద్ధతులు పాటించాలి

### మండల వ్యవసాయ అధికారి భాస్కర్




చీమకుర్తి, మేజర్‌న్యూస్: మండలంలో మంచికలపాడు, తొర్రగుడిపాడు గ్రామాల్లో బుధవారం వ్యవసాయ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం జరిపినట్లు చీమకుర్తి మండల వ్యవసాయాధికారి డి.వి.భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి భాస్కర్ మాట్లాడుతూ పచ్చిరొట్ట వాడుట వలన కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. పచ్చిరొట్ట విత్తనాల పైర్లను పూత దశలో కలియదున్నడం వలన అందులో ఉండే నత్రజని పోషకం ప్రధాన పంటలకు ఉపయోగపడి ప్రధాన పంటలలో రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులు తీసుకోవాలని చూచించరు. సజ్జ, వరి, పంటలలో పాటించ వలిసిన పద్ధతులు గురించి వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం, ఈ కెవైసి ప్రభుత్వం అప్డేట్ చేసిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యయసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం సామాజిక బాధ్యత

### బిజెపి రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి యామినిశర్మ



పంగులూరు, మేజర్ న్యూస్: మొక్కలు నాటడం సామాజిక బాధ్యత, ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని బిజెపి రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి యామిని శర్మ అన్నారు. బుధవారంలో వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా బిజెపి బాపట్ల జిల్లా అధ్యక్షులు కొండమది బంగారు బాబు ఆధ్వర్యంలో అద్దంకి గోశాల యందు మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్నారు. మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందనే అన్నారు. బాపట్ల జిల్లాలో బిజెపి ప్రజలకు చేరువచేసి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జిల్లా అధ్యక్షులు బంగారు బాబు ముందున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి యామిని శర్మ కృష్ణారెడ్డి, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పూసపాటి సాంబశివరావు, బాపట్ల జిల్లా యువజన నాయకులు కోళ్లపూడి సురేష్ బాబు జిల్లా బీసీ సంఘ నాయకులు చేబ్రోలు రవిచంద్ర చారి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుంటే ఉపేక్షించేది లేదు

### నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి



పొదిలి, మేజర్ న్యూస్: ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుంటే ఎంతటి వారినైనా ఉపేక్షించే ప్రసక్తేలేదని నగర పంచాయతీ కమిషనర్ కేఎల్ నారాయణరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం నగర పంచాయతీ పరిధిలో పలు ఆక్రములను ఆయన దగ్గరుండి తొలగించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకోవడం చట్టరీత్యా నేరమని, ఆక్రమణదారులు స్వచ్ఛందంగా ఆక్రమణలను తొలగించుకోవాలని హెచ్చరించారు. లేకుంటే ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే ఆక్రమణలను తొలగించడం జరుగుతుందన్నారు. ఆక్రమణదారులు నగర పంచాయతీ అధికారులకు సహకరించి నగర పంచాయతీ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎగువచెర్లోపల్లి, చిలకచర్లగూడెం గ్రామాలలో 'పొలం పిలుస్తోంది'



దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ఎగువ చెర్లోపల్లి, చిలకచర్లగూడెం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.జవహర్ లాల్ నాయక్, మాట్లాడుతూ ముందుగా గ్రామంలో సాగు చేసిన ప్రత్తి పంటను క్షేత్ర పర్యటన నిర్వహించి సస్య రక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్యం గురించి రైతులకు అవగాహనా కల్పించడం జరిగింది. వ్యవసాయ శాఖ ద్వారా అమలువుతున్న పథకాలైన భూసారా పరిరక్షణ పథకం, సబ్సిడీ విత్తనాలు, అన్నదాత సుఖీభవ-, పీఎం కిసాన్, ధర్తి ఆభ జన్ భగీరథ అభియాన్, వ్యవసాయ యంత్రికరణ, సిసిఆర్‌సి కార్డులు, పథకాల గురించి రైతులకు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో టిఏ నాగరాజు నాయక్, వీఆర్వో చెన్నయ్య, విఎస్ ఏ.షేడ్రాక్ బాబు, ఏపీ.సీ.ఎన్.ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రాయితీపై పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం 50శాతం రాయితీపై జనుము, జీలుగ, పిల్లిపెసర విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు అవసరమైన రైతులు రైతుసేవా కేంద్రంలో సంప్రదించాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి పి.శ్రీనివాసులు రైతులకు సూచించారు. బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండలంలోని పెదగోగులపల్లె, రామాపురం గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఇఓ మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలు భూమిలో వేసి పూతకు వచ్చినదశలో దున్నినట్లయితే భూమి సారవంతంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా భూసార పరీక్షల వలన కలుగు ఉపయోగాలు అదేవిధంగా కౌలు సాగుహక్కు పత్రాలు గురించి రైతులకు వివరించారు. ప్రభుత్వం త్వరలో అందించనున్న అన్నదాత సుఖీభవ పథకానికి సంభందించి ఈకెవైసి అప్లేట్ చేయడం జరిగిందని అర్హత కలిగిన ప్రతిరైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద నగదు అందజేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు రైతులకు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఇఓ శ్రీనివాసులు, వ్యవసాయ సిబ్బంది వెంకటరెడ్డి, షేక్ ఖాసిం, రాజశేఖర్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

